ఫిబ్రవరి - 2017

# పరిశుద్ధత

ఆధ్యాత్మిక మాస పత్రిక


ప్రధాన సంపాదకులు :

**రెవ.డా॥ కె. జోసఫ్**

సర్క్యులేషన్ :

**సామ్రాట్ కొడవటికంటి**

**చందా వివరాలు :**

సంవత్సర చందా రూ. 200/-

పోషక చందా రూ. 1500/-

జీవితచందా రూ. 5000/-

**చిరునామా :**

ఎడిటర్, పరిశుద్ధత

పోస్ట్‌బాక్స్ నెం. 28, క్లౌపేట, 6వలైను

ఒంగోలు-523001, ప్రకాశంజిల్లా

ఫోన్: 08592-231281

సెల్ : 9704255416

**బ్యాంక్ అకౌంట్ వివరాలు :**

A/c Name: **K. Joseph**

A/c No.: **10957380353**

Bank: SBI Main Branch, Ongole

IFSC Code : SBIN0000890


## విషయసూచిక


| | | |
|---|---|---|
| సంపాదకీయం | ఎడిటర్ | 02 |
| బర్నబా | కొడవటికంటి | 03 |
| అక్రమము చేయువారలారా! | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 05 |
| బైబిలు ప్రాముఖ్యత | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 07 |
| జ్ఞానము కలిగిన స్త్రీ | శ్రీమతి రేచల్ జోసఫ్ | 09 |
| మొర్ర వినే దేవుడు | సాక్ష్యము | 10 |
| ఏడు సంఘాలు | బ్రదర్ కె. సామ్రాట్‌గారు | 12 |
| చరిత్రలో నమోదుకాని ఒకరోజు | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 15 |
| అబ్రాహాము మామయ్య కథలు | రెవ.డా॥కె.జోసఫ్‌గారు | 16 |
| దేవుడు తీసుకెళ్ళి మా అన్న | సాక్ష్యము | 18 |
| లోకంతీరు | ఇమ్మానియేలు రాజేంద్ర | 20 |
| అక్షరయజ్ఞం - బైబిల్ క్విజ్ | శ్రీమతి కె.ప్రసన్న పరాక్రమ్‌గారు | 23 |



INDIA EVANGELISTIC & RELIEF FELLOWSHIP

EVANGELISM
- Church Planting
- Evangelistic Crusades
- Pastor's Seminars
- Youth Ministry
- T.V.Ministry
- Magazine Ministry
- Audio Ministry
- Jail & Prison Ministry
- IERF International Ministry
- Hanna Women Ministries

RELIEF
- Orphanage
- Child Development Centers
- Education (U.C.L.I. Schools)
- Widows & Lepers Care
- Medical Assistance
- Help in Natural Calamity
- Flood Relief
- Mobile Medical Ministry
- Children Care Ministry

# సంపాదకీయం.....



ప్రియ పరిశుద్ధత పాఠకులకు ప్రభువు నామమున శుభాభివందనములు.

పరిశుద్ధత మాసపత్రికను ఆదరిస్తున్నందుకు మీకు వందనాలు తెలియజేయుచున్నాను. ఇప్పటి వరకు పత్రిక చందాకట్టిన వారికి కృతజ్ఞతలు. పేపరు, ప్రింటింగ్, పోస్టల్ చార్జీలు పెరిగినందువల్ల జనవరి నెల నుండి పత్రిక చందాను రూ. 150/- నుండి 200/- లకు పెంచటం జరిగింది. పాఠకులు సహృదయముతో అర్థం చేసుకుని సహకరించగలరు. మేము ముందుగా తెలియజేసిన ప్రకారం గత కొన్ని సంవత్సరాలుగా పత్రిక పొందుతూ, ఇప్పటి వరకు చందా కట్టని వారికి వరుస క్రమంలో పత్రిక ఆపివేస్తున్నాము. క్రిస్మస్ పండుగ బిజీలో ఉన్నందువలన బైబిల్ క్విజ్‌లో బహుమతి గెలుపొందిన వారికి బహుమతి పంపడం ఆలస్యమైనది. అందరికీ త్వరలోనే పంపిస్తాము. క్యాలెండర్ కోసం SMS పంపించిన వారందరికీ క్యాలెండర్ పంపించాము. అయితే చాలామంది ఫోన్ చేసి క్యాలెండర్ రాలేదని చెప్తున్నారు. పత్రిక కూడా రావడం లేదని ఫోన్ చేస్తున్నారు. దయచేసి మీ పోస్ట్‌మాన్‌ని అడగండి.

పత్రికలో 'పాఠకుల పేజీ' ని ఉపయోగించుకొని చందాదారులు మీ కుటుంబ సభ్యుల యొక్క జన్మదిన శుభాకాంక్షలను పత్రికాముఖంగా తెలియజేయవచ్చును. చందా కట్టని వాళ్ళు, చందా కట్టటం ద్వారా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు. మీరు నెట్ బ్యాంకింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేయదలచి నట్లయితే మా అకౌంట్ నంబర్‌కి ట్రాన్స్‌ఫర్ చెయ్యండి. K. Joseph, A/c No. 10957380353, SBI Main Branch, Ongole, IFSC Code SBIN0000890. మీరు ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేసినట్లయితే దయచేసి మాకు 9440217726 నంబర్‌కి ఫోన్ చేసి చెప్పండి లేదా మీ పేరు, పత్రిక అడ్రస్ లేబుల్ మీద మీ సీరియల్ నంబర్, ట్రాన్స్‌ఫర్ చేసిన మొత్తం SMS చెయ్యండి. చందాదారుల వివరాలను పత్రికా ముఖంగా ప్రచురిస్తున్నాము. ఒకవేళ మీరు చందా కట్టినప్పటికీ మీ పేరు చందాదారుల లిస్టులో లేనట్లయితే వెంటనే మాకు తెలియజేయండి. బైబిల్ క్విజ్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొని బైబిల్‌జ్ఞానం సంపాదించుకోవాలని కోరుతున్నాను. దేవుడు మిమ్మును సదాకాలము దీవించును గాక! ఆమెన్!

–ఎడిటర్

**K. Joseph, SBI Main Branch, Ongole**
**A/c No. 10957380353**

# బర్నబా



## (అపొస్తలుడు రెండవభాగం)

- కొడవటికంటి

"తక్లా నా ప్రేయసీ, నీకేమైంది, ఎందుకిలా ఉన్నావు? నీ కోరిక ఏమిటో చెప్పు తీరుస్తాను" అని ప్రాధేయపడ్డాడు తిమిరస్.

తక్లా లేచి నిలుచుని "ఒనిసిఫోరస్ ఇంటివద్ద దేవుని వర్తమానం అందిస్తున్న పౌలు యొద్దకు నన్ను తీసుకొని వెళ్ళు" అన్నది.

తిమిరస్ కోపంతో ఊగిపోయాడు. పట్టణ న్యాయాధి పతి యొద్దకు వెళ్ళి పౌలు యొద్ద కొన్ని యోగశక్తులు ఉన్నాయని వాటి ద్వారా యౌవ్వన స్త్రీలను మైమరిపింప జేయుచున్నాడని ఫిర్యాదు చేశాడు. తిమిరస్ కాని, తక్లా కాని చాలా ధనవంతులైనందున, జమిందారులై నందున పౌలు జైలులో వేయబడినాడు.

అప్పుడు కాని తక్లాకు తన స్థితి తనకు తెలియరాలేదు. ఆ రాత్రి తన కంఠహారము లంచంగా ఇచ్చి తన ఇంటి ద్వారపాలకుని మంచి చేసుకొని పట్టణ చెరసాల చేరింది. తన వెండి చూపుటద్దమును చెరసాల అధికారికి లంచంగా ఇచ్చి, చెరసాలలో పౌలుని కలుసుకున్నది. ఆయన పాద ముల యొద్ద కూలబడింది. పౌలు ఏ మాత్రము తొణకక ఆ రాత్రంతా శిలువను గూర్చిన సువార్తను తక్లాకి బోధిం చాడు. తక్లా ఏడుస్తూ పౌలు చేతుల సంకెళ్ళను ముద్దు పెట్టుకున్నది. తెల్లవారినప్పుడు తిమిరస్ పౌలుని, తక్లాను పట్టణ అధిపతి యొద్దకు తీసుకొని వెళ్ళాడు. అధిపతి పౌలుకి బెత్తము దెబ్బలు శిక్ష విధించి, తక్లాను ఆమె ఇంటి ఖైదిగా ఉంచారు.

తర్వాత పౌలు ఒనిసిఫోరస్ ఇంటివద్ద నుండి వెళ్ళి యూదులు నివసించే ప్రాంతంలో ఆరాధన జరిగించు చున్నారు. ఈకోనియ రోమీయుల ప్రవాస స్థలము కాదు. అందువలన ఆ పట్టణంలో అలగాజనం ఎక్కువగా ఉన్నారు.

పౌలు సిరియా అంతియొకయలోను కుప్రలోను చేసిన వాటికంటే గొప్ప అద్భుతములను చేయసాగారు. చాలామంది యూదులు, గ్రీసు దేశస్తులు ప్రభువును అంగీకరించారు.

తక్లా వలన కలిగిన అలజడిని యూదులలో సువార్తకు వ్యతిరేకులైన వారు. తమకు అనుకూలమైన రీతిలో మరల్చు కొని అన్యజనులైన తమ అధికారులతో కలసి అపొస్తలుల మీద పడి వారిని అవమానపరచి, రాళ్ళు రువ్వి చంపవలెనని నిశ్చయించుకున్నారు. ఈ సంగతి ఒనిసిఫోరస్‌కి తెలుపబడి నపుడు ఆ రాత్రి అపొస్తలులను లుస్త్ర పట్టణానికి సాగనంప నిశ్చయించారు.

ఈకోనియ పట్టణం ఉదయాన్నే ఇంకా నిద్రలో ఉన్నప్పుడే పౌలు, బర్నబాలను తూర్పు గవిని యొద్ద నుండి పట్టణం వెలుపలికి వచ్చారు. ఆ సమయంలో ప్రయాణీకుల బగ్గీలు ఏమి ఉండవు. నడక సాగిద్దామన్నాడు పౌలు. సరేనన్నాడు బర్నబా. బర్నబా భారీ శరీరమునుక నడక ఇబ్బందికరమే. అయినప్పటికీ నడుస్తూ మాట్లాడుకుంటుంటే చాలా విషయాలు చర్చించుకోవచ్చు, నేర్చుకోవచ్చు అనుకున్నాడు.

పౌలు ఈ ప్రయాణంలో గుఱ్ఱపుబగ్గీని వద్దనడానికి వేరే కారణం ఉంది. ఆయన వీపు మీద పడిన బెత్తముల దెబ్బలు ఇంకా పూర్తిగా మానలేదు. బగ్గీలో ప్రయాణిస్తే కుదుపులకు వీపుకు తగిలి రక్తం కారవచ్చును.

"ఈకోనియలో తెక్లా వలన మీకు బెత్తము దెబ్బలు తగలటం న్యాయమేనా" అన్నాడు బర్నబా పౌలు ముఖంలోకి చూస్తూ.

"దమస్కు యొద్ద సూర్య తేజస్సు కంటే మిక్కిలి ప్రకాశవంతమైన వెలుతురు ప్రకాశించినపుడు 'సౌలా, సౌలా నన్నెందుకు హింసించుచున్నావు?' అని అడిగిన ప్రశ్నకు జవాబు ఇదే! నేనొక్కడినే శ్రమ పడలేదు. నాతో కూడా ప్రభువు శ్ర పడినట్లే గదా! క్రీస్తు పడిన పాట్లలో కొదువైన

వాటియందు మనవంతు మన శరీరమందు సంపూర్ణం చేద్దాం" అన్నాడు తలవంచుకొని ధ్యానంలో ఉన్నవానివలె.

"ఇలా హింసించబడకుండా సువార్త ప్రకటించబడదా?" అన్నాడు బర్నబా.

"వేదనలేని ప్రసవం లేదు. ఒకరు జన్మించటానికి మరియొకరు కష్టపడాలి. ఈకొనియలో అంతమంది శిష్యులుగా, అదే క్రైస్తవులవటానికి మూలం. అలనాడు మీ వలన యెరూషలేము నుండి తార్సునకు సాగనంపబడి మరలా మనిద్దరం ఈ సేవలో జత చేయబడేంత వరకు నా పరిచర్య అంతా పూర్తిగా యూదుల మధ్యనే, ఎక్కువ భాగం సమాజ మందిరమున ప్రతి విశ్రాంతి దినమున వాడుక చొప్పున హాజరయ్యే భక్తి విశ్వాసములుగల యూదా కుటుంబముల మధ్యనే. అన్యజనులలో ఎక్కువమందికి తెలియును" అన్నాడు పౌలు.

ఇప్పుడు బర్నబా ఒక ఋషిలాగా నడుస్తున్నాడు. ఆలోచనలు ఒక వైపు నుండి వేరొక వైపునకు తొందర తొందరగా పరుగెడుతున్నవి.

తనకు తెలిసిన సౌలు తన ఎదుటనే పౌలుగా మారాడు. పౌలుతో తను కడిపే ప్రతిదినము, ఘడియ ఒక క్రొత్త సంభవం. తనకు యేసును గురించి తెలిసిన మర్మము బర్నబాతో పంచుకోవాలనుకున్నాడు. కాని యుగముల లోను, తరములలోను మరుగు చేయబడియున్న మర్మము ఇతరులతో పంచుకోవటానికి వీలులేనిది. అది ఎవరికి వారే యేసు పాదముల యొద్ద నేర్చుకొనవలసినదే అను కుంటూ నడుస్తున్నాడు పౌలు.

కొంతదూరం అలా ఎవరి ఆలోచనలలో వారు నడి చారు. మొదటిజాము గడిచేసరికి మెమ్మోను కొండల ప్రక్కగా ప్రవహిస్తున్న సెలయేరు వద్ద ఆగారు. కొంచెంసేపు విశ్రాంతి తీసుకొనిన తర్వాత అల్పాహారము తీసికున్నారు.

బర్నబాకి మార్కు మదిలో మెదిలాడు. అసహనంగా కదిలాడు.

"యోహాను గుర్తొచ్చాడు?" అడిగాడు పౌలు.

కొద్దిగా కలతపడి నవ్వాడు బర్నబా.

పౌలు నవ్వి "లుస్త్ర చాలా మొరటు పట్టణం. ఇతిహాసా లకు, విగ్రహారాధనకు పుట్టినిల్లు. అక్కడ యునికే అనే గ్రీసు దేశపు యూదురాలు, ఆమె తల్లి లోయి ఇద్దరూ మంచి విశ్వాసులే. ఆమె గ్రీసు దేశస్తుని వివాహమాడింది. వారికి ఒక కుమారుడు. ఈకొనియలోవలె అక్కడ డేరాలు కట్టే పని దొరకదు" అన్నాడు పౌలు.

"అక్కడ విద్యావంతులు లేరా? అడిగాడు బర్నబా.

"చాలా తక్కువ, ఒక శతాధిపతి, అతని సైన్యము. అతనే ఆ పట్టణ న్యాయాధిపతి" చెప్పాడు పౌలు.

రమారమి పన్నెండు గంటలకు లుస్త్ర పొలిమేరలో ప్రవేశించారు. గవిని యొద్ద మంచినీళ్ళు త్రాగి యునికే ఇంటికే బయలుదేరారు. పౌలుకు ఇక్కడి దారులన్నీ బాగుగా తెలుసు.

సంపన్న కుటుంబీకులైన లోయి పితరులు అనేక సంవత్సరముల క్రితం యూదయ ప్రాంతము నుండి గలతీ దేశములకు వచ్చారు. తర్వాత సంవత్సరాలు గడిచే కొలది గ్రీకులవలె మారిపోయారు. తన కుమార్తెకు కూడా యునికే అని గ్రీకు పేరు పెట్టింది. అయినప్పటికీ తన యూదా మత విశ్వాసము మరచిపోలేదు. కొద్ది సంవత్సరాల క్రితం పౌలు ఒంటరిగా లుస్త్ర వచ్చినప్పుడు లోయి పౌలుని చేరదీసి క్రీస్తును గురించిన వర్తమానము నంగీకరించి బాప్తిస్మము తీసికొనినది. ఆమె కుమార్తెను, పది సంవత్సరాల వయస్సున్న తిమోతిని అదే విశ్వాసంలో పెంచినది.

**(సశేషం)**


**మీరు బ్యాంక్ అకౌంట్ ద్వారా చందా పంపవలసిన బ్యాంక్ అకౌంట్ వివరాలు**

| | |
|---|---|
| **Name** | **: K. Joseph** |
| **A/c Number** | **: 10957380353** |
| **Bank** | **: State Bank of India Main Branch, Ongole** |
| **IFSC Code** | **: SBIN0000890** |

మీ చందాను నెట్‌బ్యాంకింగ్ ద్వారానే పంపాలి. చందా పంపిన తర్వాత 9440217726 కి ఫోన్ చేసి చెప్పాలి లేదా మీరు కట్టిన మొత్తము, ట్రాన్‌సాక్షన్ నంబరు మెసేజ్ చెయ్యాలి.

# అక్రమము చేయువారలారా!

"అక్రమము చేయువారలారా! నా యొద్ద నుండి పొండి" అని యేసుప్రభువు పలికాడు. ఈ ప్రపంచంలో జీవించిన అనేకమంది గొప్ప వ్యక్తులు పలికిన మాటలను తమ ఇళ్ళలోను, ఆఫీసుల్లోను పెద్ద పెద్ద అక్షరాలతో కనిపించే టట్లుగా, వాటి ప్రకారము వారు నడవాలనే ఉద్దేశ్యంతో వ్రాసిపెట్టుకుంటారు. అయితే ప్రభువైన యేసుక్రీస్తు పలికిన జీవపు వాక్కులను నిర్లక్ష్యం చేయటం ఎంతో దురదృష్టకరం.

అక్రమము చేయువారలారా! అని ఎవరిని సంభోదించి అన్నాడో, ఎందుకు అన్నాడో మత్తయి 7:22లో మనం గమనించగలం. ఆ దినమందు అనేకులు ప్రభువును చూచి వారు ప్రభువు కొరకు చేసిన పనుల పట్టీని ఏకరువు పెట్టినప్పుడు ప్రభువు అనబోయే మాటని మనకు ముందుగానే చెప్తున్నాడు. అయితే ప్రభువు అన్న ఈ మాటలు విన్నప్పుడు అవి మోసం చేసేవారి గురించో, దొంగతనం, వ్యభిచారం చేసేవారి గురించో, దుర్మార్గుల గురించో అన్నాడనుకోవటం పొరపాటు. ప్రభువు ఈ మాటలు ప్రభువు నామమున పనిచేసే వారి గురించే చెప్పాడంటే ఆశ్చర్యం కలుగకపోదు. దేవుని నామమున ప్రవచించటం, అద్భుతకార్యములు చేయటం, ఇంకా అనేక కార్యాలు దేవుని నామమున చేయటం, దెయ్యములను వెళ్ళగొట్టడం, గొప్ప గొప్ప ప్రసంగాలు చేయటం జనులు చూసినప్పుడు మనం నిజంగానే దేవుని బిడ్డలమని వారు భావిస్తుంటారు. కాని దేవుడు మాత్రం నేను మిమ్మును ఎరుగను అని అంటున్నాడు. పైపెచ్చు అక్రమము చేయువారలారా! అని అంటున్నాడు. అనేకులు ఈ జాబితాలో ఉండటం గమనార్హం!

మనం దేవుని పనిచేస్తున్నామని సంతోషించవచ్చు, కాని మనం చేసే పని వలన దేవుడు సంతోషిస్తున్నాడో లేదో మనం ఆలోచించం. మన సమయంలో కొంత దేవునికి కేటాయించటం ద్వారానో, మన ఆదాయంలో కొంత దేవుని కివ్వటం ద్వారానో దేవుని సంతోషపెట్టాలనుకుంటాము. కాని దేవుడు మన నుండి ఏమి ఆశిస్తున్నాడో అన్న విషయం వదిలేసి, మనకిష్టమైన మార్గంలో, సులభమైన మార్గంలో, అనేకులు ప్రవేశించు విశాలమార్గంలో దేవుని నామమున దేవుని పని చేయాలనుకుంటున్నాము.

అయితే ఆ దినమున అనగా మన కష్టకాలములో మనం దేవుని యొద్దకు వెళ్ళి "ప్రభువా! నాకు సహాయం చెయ్యి, నేను చాలా కష్టాలలో ఉన్నాను, నేను చాలా బాధలలో ఉన్నాను, నేను నీ కొరకు ఎన్నో పనులు చేశాను, నేను నీ నామమున పనిచేశాను అని దేవునితో అనినప్పుడు దేవుడు మనలను చూచి అక్రమము చేయువారలారా! నేను మిమ్మును ఎరుగను అంటాడు. అప్పుడు మనలను ఎవరు రక్షించగలరు? సర్వసృష్టికర్తయైన దేవుడే మనలను తృణీకరించి, ఎరుగ నన్నప్పుడు ఈ లోకంలో మనలు ఎవ్వరూ కాపాడలేరు.

కాబట్టి మనం ఈ లోకానుసారం కాకుండా, ఈ లోకము కొరకు కాకుండా, ప్రభువైన యేసుక్రీస్తు మాటల చొప్పున, ప్రభువు కొరకు జీవించాలి. అప్పుడు ప్రభువు దగ్గర మన గురించి, మన అవసరాల గురించి, ప్రభువు నామమున మనము చేసే పనుల గురించి మనం ప్రభువు దగ్గర ఏకరువు పెట్టాల్సిన పనిలేదు. అసలు ఆ అవసరం కూడా రాదు. అందుకే యేసుప్రభువు చెప్తున్నాడు 'మొదట నా రాజ్యమును నీతిని వెదకుడి అప్పుడవన్నియు మీ కనుగ్రహింపబడును' అని. కాబట్టి మనం దేవుని రాజ్యాన్ని, నీతిని వెదకకుండా ప్రభువు నామమున మనమెన్ని పనులు చేసినా దేవుడు మనలను ఎరుగడు.

కాబట్టి ప్రియులారా! మనము అక్రమము చేసే వారి జాబితాలో ఉన్నామేమో మనలను పరీక్షించుకొని యేసు ప్రభువు నోట నుండి వచ్చిన మాటల ప్రకారము మనము జీవించుటకు కావలసిన ఆత్మీయ శక్తిని, బలమును ప్రసాదించమని ప్రభువును వేడుకుందాం! దేవుడు మిమ్మును దీవించును గాక!

ఇండియా ఎవాంజలిస్టిక్ అండ్ రిలీఫ్ ఫెలోషిప్ వారిచే

# ప్రత్యేక బైబిల్ క్లాసులు

## SPECIAL BIBLE CLASSES

**(INTERDENOMINATIONAL)**

## తేదిలు : 2017 ఫిబ్రవరి 20,21,22,23,24

**స్థలము: ప్రభువు సంఘము, క్లాపేట, 6వ లైను, ఒంగోలు**

**ప్రసంగీకులు :**

**Rev. R. K. Joseph,** President, IERF
**Charlie Jones,** USA
**Scott Walker,** USA
**Dan Elkings,** USA
**John Mckean,** USA
**Gary,** USA

**సంఘకాపరులు, సువార్తికులకు ఆహ్వానము**


దూరప్రాంతముల నుండి వచ్చు వారికిఉచిత భోజన వసతి, స్టయిఫండ్, రాను పోను ఆర్డినరీ బస్సు చార్జీలు ఇవ్వబడును. రిజిస్టర్ చేసుకోడానికి **<SBC-2017>** అని మీ పేరు, అడ్రసు, ఫోన్ నంబరు మాకు **9440217726** నంబరుకి **SMS** పంపండి

**హాజరైన ప్రతిఒక్కరికీ ప్రత్యేక బహుమతి కలదు.**

వివరములకు :

**బ్రదర్ కె. సామ్రాట్,** కన్వీనర్ & ఆర్గనైజర్

పోస్ట్‌బాక్స్ నెం. 28, క్లాపేట, 6వలైను, కృపాదానంవీధి, ఒంగోలు-523001 ఫోన్:9542417771



# బైబిలు ప్రాముఖ్యత

**(Importance of the Bible)**

**సేకరణ: రెవ.డా॥ కె.జోసఫ్**

నిజమే కదా! ఈ వాక్యమును చదివి అర్థం చేసుకున్న వారు దాని ఔన్నత్యమును గ్రహించి ఆత్మీయ మేలులు పొందుతారు. కీర్తనాకారుడు 119 కీర్తన 103-105 వచనాలలో వాక్యము ఆయన జిహ్వకు ఎంతో మధురంగా ఆయన నోటికి తేనెకంటే తీపిగాను పాదములకు దీపము త్రోవకు వెలుగుగానున్నట్లు వ్రాస్తున్నాడు. అదే వాక్యము తనను బ్రతికించునని (25వ) తనను స్థిరపరచునని (28వ) తన అడుగులను స్థిరపరచునని (133వ) దుష్ట మార్గములన్నిటిలో నుండి తొలగించునని వ్రాస్తున్నాడు. ఇంకా చెప్పాలంటే ధర్మశాస్త్రము హృదయములో ఉన్న ట్లయితే తమ అడుగులు జారవని (37:31) వాక్యమును బట్టి యౌవనులు తమ నడతను శుద్ధి చేసుకొనగలరని (119:9), వాక్యము హృదయములో నున్నట్లయితే ఆయన యెదుట పాపము చేయమని (119:9) కీర్తనాకారుడు బోధించుచున్నాడు. అవును ఈ వాక్యములో జీవమున్నది. అది మనుష్యులకు వెలుగైయున్నది. అయితే క్రైస్తవేతరులే కాదు క్రైస్తవులు కూడా వాక్యమును అన్యమైనదిగా భావించి కేవలం సంఘ కాపరులకు, వారి ప్రసంగాలకు ఉపయోగ పడే ఒక టెక్స్ట్‌బుక్ (Text Book) అని అనుకుంటారు. ఈ వాక్యము ఇహలోకంలో ఉన్న మనకు బుద్ధి కలుగు టకు ఆత్మావేశము వలన వ్రాయబడిన ఈ మాటలను అన్యములుగా భావించుట ఎంతో దుఃఖకరమైన విషయం. హోషేయా (8:12) ప్రవక్త ద్వారా పలికిన ఈ మాటలు ఈ దినములలో కూడా యధార్థములే "నేను అతని కొరకు నా ధర్మశాస్త్రమును పరిపూర్ణముగా వ్రాయించి నియమించి నను వాటిని అతడు అన్యములుగా ఎంచెను".

**ఈ వాక్యమును ఎడతెగక ధ్యానించవలెనను టకు కొన్ని కారణములను తెలుసుకొందాం :**

1. యోహాను 5:39 మూలభాషలో - లేఖనములయందు మీకు నిత్య జీవము కలదని తలంచుచు వాటిని "పరి శోధించుడి" అని వ్రాయబడి యున్నది. ఆయన ఆజ్ఞయై యున్నది లేఖనములను ధ్యానించుట ఆయన ఆజ్ఞకు లోబడుట.

2. ఇదే వాక్యములో లేఖనములయందు జీవమున్నదని ధ్యానించుట ద్వారా మనకు నిత్యజీవము కలుగునని స్పష్ట మగుచున్నది.

3. వాక్యమును ధ్యానించడమనేది ఒక గొప్ప ధన్యత. కీర్తనలు 1:2,3 "యెహోవా ధర్మశాస్త్రమునందు ఆనందిం చుచు దివారాత్రములు దానిని ధ్యానించువాడు ధన్యుడు". వాక్యము ధ్యానించుట వలన ఫలవంతమైన జీవితము, ఇతరులకు ఆశీర్వాదకరమైన జీవితము కలుగును. "అతడు నీటికాలువల యోరను నాటబడినదై ఆకు వాడక తన కాలమందు ఫలమిచ్చు చెట్టువలె నుండును. అతడు చేయు నదంతయు సఫలమగును".

4. ప్రకటన 1:3 "సమయము సమీపించి యున్నది గనుక ఈ ప్రవచన వాక్యములు చదువు వాడును, వాటిని విని యిందులో వ్రాయబడిన సంగతులను గైకొనువారును ధన్యులు". దేవునిచే ధన్యులు అని పిలువబడుదుము. ఆయన మన జీవితములను ఆశీర్వాదకరముగా చేయును.

5. మన ప్రార్థనలకు జవాబు ఇవ్వబడుతుంది. యోహాను 15:7 "మీయందు నా మాటలు నిలిచి యున్నట్లయితే మీకేది యిష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహించబడును".

6. వాక్య ధ్యానము పాపమునకు దూరముగా ఉంచును. కీర్తన 119:11 " నీ యెదుట నేను పాపము చేయకుండు నట్లు నా హృదయములో నీ వాక్యమును ఉంచుకొని యున్నాను".

7. వాక్యధ్యానము అధిక జ్ఞానము పుట్టించును. కీర్తనలు 119:98-100 "నా శత్రువులను మించిన జ్ఞానము అవి నాకు కలుగచేయుచున్నవి... నా బోధకులందరి కంటె నాకు విశేష జ్ఞానము గలదు".

8. వాక్యధ్యానము తెలివిలేని వారికి తెలివి కలిగించును. కీర్తనలు 119:130 "నీ వాక్యము వెల్లడి అగుటతోడనే వెలుగు కలుగును. అది తెలివిలేని వారికి తెలివి కలిగించును".

9. 2తిమోతి : "దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉప దేశించుటకును, ఖండించుట కును, తప్పుదిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమైయున్నది".

10. హెబ్రీ 4:12 "దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గముకంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మను కీళ్ళను మూలుగను విభజించునంత మట్టుకు దూరుచు, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది".

11. ప్రభువుయొక్క మహాశక్తినిబట్టి ఆయనయందు బలవంతులై యుండుటకు, అపవాది అనగా సాతాను తంత్రములను ఎదిరించుటకు, ప్రధానులతోను, అధికారుల తోను, ప్రస్తుత అంధకార సంబంధులగు లోకనాధులతోను, ఆకాశమండలమందున్న దురాత్మల సమూహములతో పోరాడుటకు, ఎదిరించుటకు, శక్తిమంతులమగునట్లు ఆయన ఇచ్చు సర్వాంగ కవచములో దేవుని వాక్యము రెండంచులుగల ఆత్మ ఖడ్గము (ఎఫెసీ 6:10-17). ఈ వాక్యధ్యానము ఆత్మీయ పోరాటంలో ఎంతగానో ఉపయోగ పడుతుంది. అపవాదికి యేసయ్యకు జరిగిన ఆత్మీయ పోరాట ములో (మత్తయి 4:1-11, లూకా 4:1-13) అపవాది వాక్యమును ఉపయోగించగా యేసయ్య కూడా వాక్యఖడ్గము ద్వారానే ఎదిరించి తరిమి వేయగలిగాడు. అపవాదిని ఎదిరించుడి అప్పుడు వాడు మీ యొద్ద నుండి పారిపోవును (యాకోబు 4:1-7).

12. ఎఫెసీ 5:25-27 "క్రీస్తు కూడా సంఘమును ప్రేమించి అది కళంకమైనను, ముడుతయైనను అట్టిది మరి ఏదైనను లేక పరిశుద్ధమైనది గాను, నిర్దోషమైనదిగాను, మహిమగల సంఘముగాను ఆయన తన యెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని, వాక్యముతో ఉదక స్నానము చేత దానిని పవిత్రపరచి, పరిశుద్ధపరచుటకై దానికొరకు తన్నుతాను అప్పగించు కొనెను". వాక్య పఠనము, ధ్యానము మనలను శుద్ధిచేయును, పవిత్రపరచును.

## 2017 చందా వివరాలు

**సంవత్సర చందా రూ. 200/- లు**

**పోషక చందా చందా రూ. 1500/- లు**

**జీవిత చందా రూ. 5000/- లు**

**ప్రేరేపణ చందా రూ. 200 లు పైన ఎంతైనా పంపవచ్చును**

పేపరు, ప్రింటింగ్ చార్జీలు, పోస్టల్ సర్వీస్ చార్జీలు పెరిగినందు వలన పత్రిక చందాను కూడా పెంచడమైనది. పాఠకులు సహృదయముతో అర్ధము చేసుకొని సహకరించవలసినదిగా ప్రభువు నామమున కోరుచున్నాము.

**-ఎడిటర్**

స్త్రీల విభాగము

# జ్ఞానము కలిగిన స్త్రీ



శ్రీమతి కె. రేచల్ జోసఫ్,
హన్నా ఉమెన్స్ ప్రెసిడెంట్

జ్ఞానవంతురాలు తన ఇల్లు కట్టును అని దేవుని వాక్యము చెప్పుచున్నది. జ్ఞానమునకు చెవి యొగ్గి హృదయ పూర్వకముగా తెలివికైమొఱ్ఱ పెట్టి వివేచనకై మనవి చేసి వెండిని వెదకినట్లు వెదకి హృదయమందు భయభక్తులు కలిగి యుంటే ఆయనను గూర్చిన జ్ఞానము నీకు లభించును. ఆయన జ్ఞాన మిచ్చువాడు. పూర్ణ హృదయముతో దేవుని యందు నమ్మకముంచి తన స్వబుద్ధితో నడవక తన ప్రవర్తన అంతటియందు దేవుని చిత్తానికి ఆయన అధికారానికి ఒప్పుకొన్నచో జ్ఞానము సంపాదించుకొందువు. జ్ఞానము సంపాదించి స్త్రీ ధన్యురాలు. జ్ఞానము కలిగిన స్త్రీ ఘనతనా బుద్ధిని దేవునియెడల భయమును సంపాదించుకొనును. జ్ఞానముగల స్త్రీ ఇల్లుకట్టును.

గృహం కట్టుకొనిన స్త్రీ ఎంతో ఓర్పు, సహనం, ప్రార్థన కల్గి తన కుటుంబాన్ని జీవమార్గంలోకి నడిపించును - జ్ఞానము కలిగిన స్త్రీ ప్రభుని ప్రేమించును జాగ్రత్తగా వెదకి ఆయనను కనుగొని ఆయన చిత్తము లేనిది ఒక్క అడాగైనను ముందుకు వేయదు. తన జీవిత అవసరతలయందు దేవుని వాగ్దానాలను స్వతంత్రించుకొని అనుభవిస్తుంది. దేవుని ప్రేమించి ఒక ఆస్తిపరురాలుగా ఉండి తన విధులను నింపుకొంటుంది. జ్ఞానము గల స్త్రీ మౌనముగా ఉండును. ఇతరులను రక్షించును. జ్ఞానము సంపాదించుకొనుటకు మనము దేవుని మాటలకు లోబడాలి. ప్రార్థించాలి. వాక్యము చదివి ప్రభువు మాట గైకొనాలి. విశ్వాసమనే డాలు, వాక్యమనే ఖడ్గము, రక్షణ అనే శిరస్త్రాణము ధరించుకోవాలి జ్ఞానముతో ఇల్లు కట్టుకొనేలా చెయ్యి ప్రభువా అని అడాగుచు దేవుని సన్నిధిలో యధార్ధత కలిగి జీవించాలి.

జ్ఞానము కలిగిన స్త్రీ తన బిడ్డల కొరకు రేయి మొదట జాముననలేచి నీళ్ళు కుమ్మరించునట్లు తన హృదయాన్ని కుమ్మరించి ప్రార్థిచును. ఒక్కొక్క బిడ్డ నిమిత్తము ఉపవాస ముండి బిడ్డల నడవడిక గమనిస్తు హెచ్చరించును. తన బిడ్డలను ప్రభువు త్రోవలలో నడిపించును. జ్ఞానము కలిగిన స్త్రీ తన ఇంటి వారి నడతలను బాగుగా కనిపెట్టును. పనిచేయకుండా భోజనము చేయదు. తన భర్తను ప్రేమించును. ప్రేమతో తన భర్త దోషములను కప్పును. ప్రేమతో సహించును. ప్రేమతో ఓర్చుకొనును. ప్రేమతో తాళుకొనును. తన జీవితాంతం నమ్మకస్థురాలై జీవించును. ప్రభువునకు వలె అన్ని విషయములలో తన భర్తకు లోబడును. సరియైన సాటియునైన గుణమును అలంకారము కలిగి యుండును. భర్త చేసే మంచి పనులను పొగడ అన్ని సమయములలో భర్తను ఆదుకొని ఆదరించును. భర్తతో బిడ్డలతో కలిసి ప్రార్ధనలో కూర్చుండి ప్రభువుని స్తుతించును.

యెహోవాయందు భయభక్తులు కలిగిన స్త్రీ కొనియాడ బడును. ఆమె చేసే ప్రతి పనిని బట్టి దానికి ప్రతిఫలం పొందును. గవునుల యొద్ద ఆయె కొనియాడబడును. అపరంజిని సంపాదించుట కంటె జ్ఞానము సంపాదించుట ఎంతో శ్రేష్టము. వెండిని సంపాదించుట కంటె తెలివిని సంపాదించుట ఎంతో మేలు అని ఎరిగి తన కుటుంబమును జ్ఞానముతో శ్రేష్టముగా కట్టుకొనుచు దేవుని మేలులను పొందును. జీవం కలిగిన దేవుని స్తుతిస్తూ తన గృహమును కాపాడుకొనును. స్త్రీలారా ప్రభువు ఇచ్చు జ్ఞానముతో మన గృహములను కట్టుకుందాము. దేవుడు మీకు సహాయము చేయునుగాక! ఆమెన్.

సాక్ష్యము

# మొర్ర వినే దేవుడు

నా పేరు సుభద్ర. మాది గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, నూతక్కి గ్రామము. నేను ఇంటర్ వరకు చదివాను. నేను పుట్టుకతో క్రైస్తవురాలను. నాకు 2008లో విజయవాడ వాస్తవ్యులు కాశె పేరయ్య, పాపమ్మల రెండవ కుమారుడు వెంకటేశ్వరరావుకి ఇచ్చి వివాహము చేశారు. ఆయన లారి డ్రైవరుగా పని చేసేవారు. వారిది హిందూ కుటుంబము. అప్పటికి నేను బాప్తిస్మము తీసుకోలేదు. వివాహము నిశ్చయమైన తర్వాత మా పాస్టరుగారు నాకు బాప్తిస్మం ఇస్తాను అన్నాడు. కాని మా పిన్నిగారు 'హిందూ కుటుంబంలోకి వెళ్తున్నావు కదా! బాప్తిస్మం ఎందుకులే' అని అభ్యంతరం చెప్పారు. అందుకని బాప్తిస్మం తీయించు కోలేదు. అయితే మా మేనత్తలు హిందూ వివాహము చేసుకోడానికి అభ్యంతరం చెప్పారు. కాని తల్లిదండ్రుల ఇష్టప్రకారం వివాహం జరిగింది. వివాహము తర్వాత ఆ కుటుంబంలో విగ్రహాలకు పూజ చెయ్యాల్సి వస్తుందేమోనని భయపడ్డాను. కాని మా వారు మాత్రం పూజ చెయ్యమని చెప్పలేదు నా ఇష్ట ప్రకారం చర్చీకి వెళ్ళమన్నాడు. నేను మా వారిని చర్చీ రమ్మని అడిగినప్పుడు నేను రాను, నీ యిష్ట ప్రకారం నిన్ను చర్చీకి వెళ్ళమన్నాను కదా, నన్ను రమ్మని పిలవవద్దు అన్నాడు.

2009 ఆగష్టు 22న నాకు బాబు పుట్టాడు. అయితే బాబు కడుపులో ఉన్నప్పుడు సరిగా ఆహారం అందక అనారోగ్యంతో పుట్టాడు. బాబు చనిపోతాడు అని చెప్పారు. ఆ విషయం నాకు తెలిసి డిప్రెషన్‌కి లోనయ్యాను. హైబీపి వచ్చింది. బాబును నా ఎదురుగా ఉంచకుండా వేరే ఆసుపత్రికి తీసుకెళ్ళారు. అక్కడ బాబు పుట్టిన ఐదు రోజుల తర్వాత చనిపోయాడు. అయితే నా బిపి తగ్గే వరకు ఆ విషయం నాకు చెప్పలేదు. బాబు చనిపోయిన పది రోజుల తర్వాత నాకు తెలిసింది. అప్పుడు చాలా బాధపడ్డాను. అయితే బాబు ప్రథమ ఫలము కాబట్టి దేవుడు తీసుకున్నాడు అనుకున్నాను.

తర్వాత 2011 ఏప్రిల్ 20న నాకు మా పాప 'నేహ' పుట్టింది. ఒక సంవత్సరం తర్వాత పాపకి డెంగ్యూ జ్వరం వచ్చింది. అది విన్నప్పుడు చాలా బాధపడ్డాను. 'నేను ఎవరికీ అన్యాయం చేయలేదు నాకెందుకు ఈ శిక్ష అని దేవునితో మొర్రపెట్టుకున్నాను. అయితే డాక్టరుగారు ధైర్యం చెప్పి తగ్గిపోతుంది అని చెప్పారు. అయితే నేను దేవుని మీద ఎంతో నమ్మకంగా ఉన్నాను. నమ్మదగిన దేవుడు నాకు అన్యాయం చెయ్యడు అని నేను హృదయపూర్వకంగా నమ్మాను. ఆశ్చర్యరీతి చాలా తక్కువ సమయంలోనే పాప డెంగ్యూ జ్వరం నుండి కోలుకుంది.

2012 జనవరి 3న బాబు 'మోహన్' పుట్టాడు. అయితే బాబుకి నాలుగు నెలల వయస్సు అప్పుడు అమ్మవారు పోసింది. వాంతులు అవుతూ, తీవ్ర జ్వరము వచ్చింది. ఆసుపత్రికి తీసుకెళితే బాబుకి బాగా ఇన్ఫెక్షన్ ఉంది అని చెప్పారు. అప్పుడు మరలా దేవునికి మొర్రపెట్టుకున్నాను. 'దేవా, మొదటి గర్భఫలమును తీసుకున్నావు, ఇప్పుడు ఈ బాబు పరిస్థితి ఏంటి? నీ మీద భారం వేస్తున్నాను' అని ప్రార్థించాను. అయితే ఆ ఆసుపత్రిలో ఎన్ని మందులు వాడినా తగ్గలేదు. ఇంకొక ఆసుపత్రికి తీసుకెళ్తే, పెద్దవాళ్ళకి ఎలా ఉందో అలా ఉంది ఈ బాబుకి ఇన్ఫెక్షన్ అని చెప్పారు. నేను మాత్రం నమ్మదగిన నా దేవుడైన యేసయ్య మీద నమ్మకంతో ఆశతో ఉన్నాను. దేవా, నా బాబుకి తగ్గిపోతే సాక్ష్యము చెప్తాను అని దేవునికి మొర్రపెట్టుకున్నాను. ఆశ్చర్యకరమైన రీతిలో ఒక్క వారం రోజుల్లోనే బాబుకి తగ్గిపోయింది.

దేవుని దయవలన మాకు ఎలాంటి సమస్యలు లేకుండా పరిస్థితులన్నీ బాగానే ఉన్నాయి. 2015లో మా వారు స్వంతంగా సెకండ్ హ్యాండ్ ఐషర్ లారీ కొనుక్కోవాలి అని అనుకున్నారు. అది 6 లక్షలు అవుతుంది. అయితే అంత డబ్బు మా దగ్గర లేదు. అప్పు ఇచ్చే వాళ్ళు కూడా ఎవరూ లేరు. అప్పుడు నేను దేవుని దగ్గర మొర్ర పెట్టుకున్నాను. దేవా, ప్రతి విషయానికి నీ మీదనే ఆధారపడుతున్నాను, కాబట్టి ఈ విషయానికి కూడా నిన్నే నమ్ముకున్నాము, నీవే సహాయం చెయ్యి అని ప్రార్థించాను. అనుకోని రీతిలో మాకు తెలిసిన ఒకాయన ఆటో ఫైనాన్స్‌లో లారీ ఇప్పిస్తాను అని చెప్పాడు. ముందుగా 30,000 కట్టాలని చెప్పాడు. నా దగ్గర ఉన్న బంగారం తాకట్టు పెట్టి డబ్బు కట్టి లారీ తెచ్చుకున్నాము. 2016లో మా వారు సరుకు తీసుకొని లారీలో చెన్నై వెళ్ళాడు. అప్పుడు మా వారికి యూరిన్‌తో పాటు బ్లడ్ కూడా రావడంతో అనారోగ్యం పాలయ్యాడు. ఆ విషయం నాకు తెలిసి నేను మరలా దేవుని దగ్గర మొర్ర పెట్టుకున్నాను. ఏడ్చి ప్రార్థన చేశాను. నా దేవుడు నమ్మదగిన దేవుడు అని దేవునిపై భారం వేశాను. దేవా, నా భర్తకి సంపూర్ణ స్వస్థత ఇస్తే నేను సాక్ష్యము చెప్పు కుంటాను అని ప్రార్థించాను. మరుసటి రోజు ఉదయం మా వారికి ఫోన్ చేసి అడిగితే తగ్గిపోయింది అని చెప్పాడు. తర్వాత డాక్టరు దగ్గరకు వెళ్ళి చెకప్ చేయించుకుంటే ఎలాంటి సమస్య లేదని చెప్పాడు. దేవునికి స్తోత్రము.


మాకు చాలా ఆర్థికపరమైన సమస్యలు ఉన్నాయి. అయినప్పటికీ నేను మొర్రపెట్టిన ప్రతిసారి నా మొర్రవిని నాకు సహాయపడుతున్న దేవుని మీద భారం వేశాను. నేను మా వారు కలిసి బాప్తిస్మము తీయించుకోవాలని నా కోరిక. మా వారు కూడా ప్రతి విషయానికి దేవుని మీద ఆధారపడాలని కోరుకుంటున్నాను. నా కొరకు మా వారి కొరకు ప్రార్థించండి. మా పాప నేహ, బాబు మోహన్ కొరకు మీ అనుదిన ప్రార్థనలో జ్ఞాపకం చేసుకో గలరని కోరుకొనుచున్నాను.

## పాఠకులకు గమనిక

**'పరిశుద్ధత'** మాసపత్రికను మీరు ఎంతగానో ఆదరిస్తున్నందుకు మీకు మా కృతజ్ఞతలు. పత్రిక కావాలని అనేకమంది ఉత్తరాల ద్వారా, ఫోన్స్ ద్వారా అడుగుతున్నారు. "మీ పత్రిక ఫలానా చోట చూశాము. మీ పత్రిక చాలా బాగుందండీ, మా అధ్యాత్మిక జీవితానికి ఎంతో మేలుకరంగా ఉంది. దయచేసి మాకు కూడా పంపండి. మేము చందా కడతాము" అని అడుగుతున్నారు. అలా అడిగిన వాళ్ళందరికీ పంపాలంటే ఇప్పుడు చందా కట్టకుండా ఉచితంగా పత్రిక పొందుతున్న వాళ్ళందరికీ ఆపాలి. అందుకనే గత నెలలో పత్రికతో పాటు "పత్రిక కావాలా? వద్దా?" అనే విషయం పోస్ట్‌కార్డ్ ద్వారా తెలియజేయమని పోస్ట్‌కార్డ్ పంపించాము. అందువలన పోస్ట్‌కార్డ్ తిరిగి మాకు పంపని వాళ్ళందరికీ వరుసక్రమంలో పత్రిక ఆపివేయబడుతుంది. పత్రిక కావలసిన వాళ్ళు ఫోన్‌ద్వారా కాని, పోస్ట్‌కార్డ్ ద్వారా కాని తెలియజేయగలరు. నేటి పరిస్థితులలో పత్రిక నిర్వహణ చాలా వ్యయప్రయాసలతో కూడుకొని ఉన్నప్పటికీ, కేవలం విశ్వాసము ద్వారానే ఈ పత్రిక నిర్వహించగలుగు తున్నాము. అయితే పాఠకులు చందా కట్టడం తమ బాధ్యతగా గుర్తించాలి. ఎందుకంటే మీరు చందా కట్టటం వలన ఇంకా అనేకమందికి పత్రిక పంపడానికి సాధ్యమవుతుంది. సంవత్సరమంతటికీ కలిపి కేవలం 200/- రూపాయలు అన్నది ఎన్నతగినది కాదు. కావున పాఠకులు సహృదయముతో ఆలోచించి చందా కట్టవలసినగా ప్రభువు పేరట వేడుకొనుచున్నాను.

**- ఎడిటర్**

8



బ్రదర్ కె.సామ్రాట్

# ఏడు సంఘాలు

## సార్దీస్ సంఘము

**(మృత సంఘము. ప్రకటన 3:1-6)**

స్టాలిస్ అనే ధాతువు నుండి సార్దీస్ వచ్చింది. సంస్కరణ అని అర్థం. ఉద్ధరణకాలం అని అంటారు. సంఘకాలము క్రీ.శ.1520-1750. పేరెన్నికగన్న లిడియా రాజ్యంలో ఉంది. స్ముర్నకు తూర్పున 50 మైళ్ళ దూరంలో ఉంది. హెర్మన్ పర్వత పంక్తులలో ఒకటైన త్మోలస్ పర్వత శిఖరముపై సుమారు 1500 అడుగుల ఎత్తున కట్టబడింది. ఫలవృక్షాలకు, వస్త్ర పరిశ్రమకు నగలు తయారీ ఫ్యాక్టరీకు స్థావరం. నదీప్రవాహ ప్రాంతం గనుక చాలా బంగారు గనులున్నాయి. ప్రాచీన ప్రపంచములో శక్తివంతమైన భాగ్యవంతమైన నగరంగా పేరెన్నికగన్నది.

అలెగ్జాండర్ ది గ్రేట్ ద్వారాను, కోరెషు రాజు ద్వారాను జయించబడింది. అయితే 17వ శతాబ్దంలో సంభవించిన గొప్ప భూకంపం వల్ల నాశనం చేయబడింది. తిరిగి రోమీయుల చేత పునర్ నిర్మించబడింది. పిమ్మట అనేకులు క్రైస్తవులయ్యారు. సార్దీస్ పాతపట్టణంలో ప్రస్తుతం సార్ట్ అనే కుగ్రామం మాత్రం ఉంది. క్రీ.శ. 1909లో ప్రొఫెసర్ హెచ్.సి.బట్లర్ పర్యవేక్షణలో ప్రిన్స్టన్ విశ్వవిద్యాలయం వారు సొరంగాలు త్రవ్వారు. మొదటి ప్రపంచయుద్ధం వరకు, పరిశోధనలు కొనసాగాయి. కొంత వ్యవధి తర్వాత అనగా 1958లో హార్వర్డ్ మరియు కార్నల్ విశ్వవిద్యాలయాల వారు, అమెరికా పరిశోధనా పాఠశాలల వారి సహాయ సహకారాలతో, ప్రొఫెసర్స్ హాఫ్మాన్ మరియు డెట్వైలెట్ వారి ఆధ్వర్యంలో జరపగా గోడలు, గేటులు, ప్రతిమనాణేలు, నగలు, ఔషధజాడీలు, కుండలు, ఇత్తడి దీపస్తంభాలు, వ్రాతప్రతులు, వ్యాయామశాల, ఇంకా ఎన్నో విషయాలు కనుగొనబడ్డాయి. 270 అడుగుల పొడుగు 60 అడుగుల వెడల్పు సమాజ మందిరం కూడా కనుగొనబడింది. ఈ పట్టణం అమిత భోగములకును, కాతురత్వమునకును పేరునొందింది. పట్టణం నాశనమైనట్టుగా సంఘం కూడా మృతమయ్యింది.

**పీఠిక:** సార్దీస్లో ఉన్న సంఘపు దూతకు ఈలాగు వ్రాయుము. "ఏడు నక్షత్రములును, దేవుని ఏడాత్మలును గలవాడు చెప్పు సంగతులేవనగా నీ క్రియలను, నేనెరుగుదును. ఏమనగా - జీవించుచున్నావన్న పేరు మాత్రమున్నది గాని నీవు మృతుడవే! (3:1). ఏడు నక్షత్రాలు ఏడు ఆత్మలు గలవానిగా ప్రభువు తన్ను తాను ప్రత్యక్షపరచుకుంటున్నాడు. ఏడు సంఘాలు తనకు లెక్క చెప్పాలి. ఈ అయిదవ సంఘంలో కొన్ని విషయాలు తప్ప మంచిదేమియు లేదు. అవును, ప్రభువు ఏడు ఆత్మలు గలవాడే. "యెహోవా ఆత్మ జ్ఞానవివేకములకు ఆధారమగు ఆత్మ ఆలోచన బలములకు ఆధారమగు ఆత్మ, తెలివిని యెహోవా యెడల భయభక్తులను పుట్టించు ఆత్మ అతని మీద నిలుచును" (యెషయా 11:2). అలాగే ప్రకటన 1:4లో ఏడాత్మలు ఆయన సింహాసనము ఎదుట ఉన్నాయని పేర్కొనబడింది. బలహీనులను బలపరచేది దేవుని ఆత్మ. కావున సంఘాన్ని బలపరచే ఉద్దేశంతో యీ రీతిగా ప్రభువు ప్రత్యక్షమగుచున్నాడు. పరిశుద్ధాత్మను గురించి కొందరు విపరీత భావన ఉద్దేశం కలిగి యుంటారు. యోహాను సువార్త 14-16 అధ్యాయాల్లో వ్రాసి ఉన్నదంతా సరిగా పరిగణలోనికి తీసుకోకపోవటం చాలా పొరపాటు. ఏడు ఆత్మలు గలవాడు తన సంఘాన్ని బలపరచటానికి వాక్కునే (వాక్యమునే) ముఖ్య సాధనంగా చేసుకొని కార్యం జరిగిస్తాడు. దేవుని వాక్యముతో పొసగని విషయమేదీ

ఆయన చెప్పడు, చేయడు. సార్దీస్‌ను కూడా బలపరచే ఉద్దేశంతోనే ఆయన ప్రత్యక్షమయ్యాడు. సంఘం ఈ ప్రత్యక్షతను గుర్తించి వినూత్నీకరణ చెందటం మహద్భాగ్యం. చచ్చిన స్థితిలో ఉన్నవారికి కూడా యింకా నిర్జీవ స్థితిలో ఉన్న ఆ సంఘం యొక్క ముఖంలో, ఆవేదన, విచారం, నిస్పృహ గోచరిస్తున్నాయి. పునరుత్థాన శక్తితో సార్దీస్ సంఘ జీవితాన్ని నింప ఆశిస్తూ నక్షత్రాల్ని పట్టుకొని ప్రత్యక్షమైనాడు. ఆయన వైపు చూస్తూ నిరీక్షణ పూరితులుగా జీవించటం ఎంతో ధన్యకరము. సంఘసేవలో, సమస్యలతో సతమత మౌతున్న సేవకులకు, విశ్వాసులకు యిది మంచి సలహా, ప్రియవిశ్వాసీ, నీవిది గుర్తిస్తే చేదు అనుభవాల్ని మరచి, కలిసి పనిచేద్దామన్న సద్భావన కలుగుతుంది. సంఘం తిరిగి సమకూర్చబడుతుంది. దేవుని సన్నిధి మనం అనుభవించగలము. గనుక నిరీక్షణ, బలాలకు ఆధారభూతుడైన దేవుని ప్రత్యక్షతను మనం వ్యక్తిగతంగా అన్వయించుకుందాం.

"నీ క్రియలను నేనెరుగుదును" మన క్రియలను ప్రభువు ఎల్లప్పుడు ఎరిగినవాడే. అవి సత్క్రియలైననూ, దుష్క్రియలైననూ ప్రభువు వాటన్నిటిని ఎరుగును. యేసు అందరిని ఎరిగిన వాడు. అన్నిటిని ఎరిగిన వాడు. సార్దీస్‌లోని వారి క్రియలు ఏమిటయ్యా అంటే వారు బ్రతికున్నామని అనుకుంటున్నారుగాని వారు ఆత్మీయంగా చచ్చినవారే. తిరిగి జన్మించామని, క్రీస్తునందు క్రొత్తజీవితం ఉందని చెప్పుకుంటున్నారు. వారింకను పాపములచేత చచ్చినవారై యున్నారు (ఎఫెసీ. 2:1) క్రీస్తు రూపంలోకి వారు రాలేదు. అవిధేయత యింకా ఉంది. లోకములో ఉన్నదంతా వారిలో ఉంది. వారి హృదయము కుదర్చలేనంత వ్యాధిగ్రస్తంగా కన్పిస్తుంది. అరికాలు మొదలుకొని నడినెత్తి వరకు గాయాలు దెబ్బలు పచ్చిపుండ్లు. పైకి మాత్రం ఎంతో హుందాగా కన్పిస్తున్నారు. జీవించుచున్నావని పేరు మాత్రం వుంది. చూడ్డానికి బ్రతికినోడే గాని వాస్తవానికి చచ్చినోడు. అసలు పాపాల నుంచి సరైన విముక్తి విడుదల కలగలేదు.

విశ్వసిస్తేగా, విమోచించబడటానికి. ఊహ మాత్రానికే క్రైస్తవులయ్యాం అనిపిస్తుంది వారి జీవితం. అందులో వారు రోమన్ కేథలిక్ వారి యాజమాన్యం క్రింద జీవిస్తున్న దినాలవి. బోలెడంత సుఖం, భోగం ఉంది. భక్తిలేదు. "సుఖభోగములయందు ప్రవర్తించునది బ్రతుకుచుండియు చచ్చినదై యుండును" (1తిమోతి 5:6). శరీరాన్ని బాగా పెంచుకుంటున్నారు. అది బాగా బలిసి తిరగబడి పాపం చేస్తుంది. సుఖభోగాలకు ఆకర్షితురాలైనందున చచ్చింది. పోనీ విశ్వసించిందే అనుకుందాం. క్రియలుండాలి గదా అవి లేవు. "క్రియలులేని విశ్వాసము మృతము" (యాకోబు 2:26). కావున ప్రతి సంఘము తన క్రియలను కనపర్చాలి. క్రైస్తవ ప్రవర్తనలో ఇది ముమ్మాటికీ నిజము. నేను రక్షించబడ్డాను లేక జీవిస్తున్నాను అని చెప్పే ప్రతి వ్యక్తికీ బైబిలు చదవడము, సహవాసం, ప్రార్థన, క్రీస్తుకు లోబడటం మొదలగునవి నిత్యకృత్యాలుగా మారిపోవాలి. అబ్రాహాము విశ్వాసపు క్రియలు చేశాడు. కొర్నేలి క్రియలు చేశాడు, రాహాబను వేశ్య విశ్వాసమునకు తగిన క్రియను చేసి, తన వారందరిని రక్షించుకుంది. కార్యాచరణలో క్రైస్తవ్యం కనబడక పోవడమే సార్దీస్ లోపం. ఆధ్యాత్మిక వ్యాయామం లేదు. వ్యవస్థాగతమైన కార్యక్రమాల జోరు ఎక్కువ. అవి చచ్చు కార్యక్రమాలు. అందుచేత ఈలాంటి పరిస్థితిలో ఉన్న విశ్వాసులకు, సంఘాలకు ప్రభువు చెప్పేదేమంటే "నిద్రించుచున్న నీవు మేల్కొని మృతులలో నుండి లెమ్ము, క్రీస్తు నీ మీద ప్రకాశించునని ఆయన చెప్పుచున్నాడు" (ఎఫెసీ. 5:14). అంధకార క్రియల్లో జీవిస్తున్న నా ప్రియ స్నేహితులారా! మేల్కొనండి, లెండి పాపపు శక్తిని ప్రభువు భగ్నం చేయగలడు. స్తంభనముగా ఉండుద్దొ. రక్షించబడ్డామన్న తృప్తితో వ్యర్థమైన జీవితం జీవించవద్దు.

నేనొక యౌవనస్తుని గురించి విన్నాను. అతని వయస్సు 27 సంవత్సరాలు. బాల్యంలో క్రీస్తునందు మంచి విశ్వాసం గలవాడు. అయితే యౌవనదశకు చేరుకున్నాడు. లోకాశల చేత వ్యామోహితుడై ప్రభువును మరచిపోయాడు. పిమ్మట రెండు మూడు సంవత్సరాలకి, వ్యాధి కారణంగా మరణాన్ని ఎదుర్కోవల్సి వచ్చింది. సంఘకాపరి తన్ను చూడ్డానికి వచ్చినప్పుడు ఆ రోగి చలించలేదు. వాక్యానికి కఠిన హృదయుడుగా కన్పించాడు. కాని ఆ రాత్రిలో అతని హృదయంలో ఒక వింతైన ఆధ్యాత్మిక చైతన్యం కలిగింది.

స్వప్నంలో తానొక కొయ్యపనుల ఎగ్జిబిషన్‌లో ఉన్నట్లు చూచాడు. అతను వడ్రంగంలో మంచినేర్పరి. తాను చెక్కిన అనేక కళాఖండాలు ఆ ఎగ్జిబిషన్‌లో ఉన్నాయి. ఆకస్మికంగా ఆ భవనానికి నిప్పంటుకున్నదట. ఆ స్వప్నంలో తాను తప్పించుకున్నాడుగాని అతడు కష్టపడి చేసిన కళా ఖండాలన్నీ కాలి బుగ్గి అయిపోయాయి. అతనికి మెలకువ వచ్చింది. ఆ కల తన జీవిత దర్పణం అని గ్రహించాడు. రక్షించబడ్డాను అనుకుంటూ అతడు చేసిన క్రియలు (కళా ఖండాలు) కర్ర, గడ్డి, కొయ్యకాలు వంటివని, యీ క్రియల తోనే తన జీవితాంతం గడిపి వేసినందుకు చాలా విచారిం చాడు. కొనవూపిరితో ఉన్న అతడు ఈ గ్రహింపు ఫలితంగా పశ్చాత్తాపపడి, ప్రభువు పాదాల దగ్గరకు మరలా వచ్చాడు.


కొన ఊపిరితో ఉన్న సంఘమేదైనా సరే తన తప్పును ఒప్పుకొని దేవుని సహాయాన్ని కోరుకుంటే ప్రభువు వారిని శక్తివంతులనుగా చేస్తాడు. భ్రష్టత్వం నుంచి బయటపడే అవకాశం ఉంటుంది. ఈ గ్రహింపును ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా కొన ఊపిరి పోయే ప్రమాదం వాటిల్లుతుంది. ప్రాణం పోతున్న వానికి సహాయం చేయాలి (సామె. 31:6).

---

**15వ పేజీ తరువాయి....**

మాత్రమే సూర్యుడు ఆగిపోయాడు. మరి ఇంకా 40 నిమిషాలు తేడా సరి చేయబడనట్లయితే ఆకాశంలో ప్రమా దాలు తప్పవు! శాస్త్రవేత్తలు మరల బైబిల్ వెతికారు. మతిపోయే మరొక సత్యం 2రాజుల గ్రంథంలో కనుగొన్నారు. అది హిజ్కియాకు మరణకరమైన రోగము కలుగగా ప్రవక్తయగు యెషయా యెహోవాను ప్రార్థింపగా ఆయన ఆహాజు గడియారపు పలక మీద పదిమెట్లు ముందరికి నడిచిన నీడ పది మెట్లు వెనుకకు తిరిగి పోవునట్లు చేసెను (2రాజులు 20:1-11). గడియారపు పలక మీద 10 మెట్లు (డిగ్రీలు) లెక్కగడితే ఖచ్చితంగా 40 నిమిషాల సమయం! యెహోషువ కాలంలో 23 గంటల 20 నిమిషాలు, హిజ్కియా కాలంలో 40 నిమిషాలు వెరసి 24 గంటలు. ఇది దేవదేవుని అద్భుత శక్తి.




## చందాదారులకు జన్మదిన ప్రకటనలు ఉచితం

మీ లేదా మీ కుటుంబ సభ్యుల యొక్క 5వ తేదీ తర్వాత తేదీలలోని సందర్భాలను మాత్రమే పంపించాలి. ఫోటో ప్రచురించాలంటే ఫుల్ ఫోటోని **Whatsapp** ద్వారా 9440217726కి లేదా ఈ-మెయిల్ ద్వారా holiness.ierf@gmail.comకి పంపాలి. పోస్ట్‌లో పంపకూడదు.

## ప్రకటన

**క్రైస్తవ కథలు, వ్యాసాలు, రచనలు, కవితలు, పాటలు మొదలగునవి మా ప్రియ పాఠకుల నుండి కోరడమైనది. ఆసక్తి గలవారు తమ తమ భావాలను మా పత్రిక ద్వారా పాఠకులకు అందించవచ్చు. ఉత్తమ కథకు బహుమానం వుంటుంది. క్రైస్తవ కథ ఏదైనా 2 పేజీలకు మించకూడదు.**

# చరిత్రలో నమోదు కాని ఒకరోజు

**(బైబిలు సత్యం అని రుజువు చేసిన నాసా శాస్త్రవేత్తలు)**

సర్వసృష్టికర్తయైన దేవుడు లేడని తలంచే కొందరు శాస్త్రజ్ఞులు, బైబిలు సత్యజ్ఞానమని గ్రహింపలేని కొందరు విజ్ఞులకు, ఆయన అద్భుత శక్తి ప్రభావములను, ఆయన స్వాభౌమత్వమును ఋజువు పరిచే సంఘటన ఇటీవల నాసా (అమెరికా అంతరిక్ష పరిశోధనా కేంద్రం)లో జరిగింది. నాసా స్పేస్ ప్రోగ్రాం కన్సల్టెంట్‌గా పనిచేస్తున్న హెరాల్డ్ హిల్ ఆ విషయాన్ని ఈ విధంగా వెల్లడించారు. కొందరు అంతరిక్ష వ్యోమగాములు మరియు శాస్త్రవేత్తలు మేరీల్యాండ్‌లోని పరిశోధనా కేంద్రంలో కొన్ని కంపూటర్లు పరిశోధనలు చేస్తున్నారు. రాబోయే 100 మరియు 1000 సంవత్సరాలలో సూర్య చంద్ర నక్షత్రాల మరియు గ్రహాల కదలికలు, వాటి వాటి స్థానచలనాలు, కంప్యూటర్ ద్వారా అంచనాలు వేయడమే వాళ్ళ పరిశోధన. రాబోయే శతాబ్దాలలో ఆకాశ నక్షత్ర స్థానాలను అంచనా వేయడం చాలా కీలకమైన అంశం. ఎందుకంటే ఈ కీలక అంచనాల ఆధారంగానే కొన్ని వందల మానవ నిర్మిత శాటిలైట్స్ వాటి నిర్థిష్టమైన కక్ష్యలలో అంతరిక్షంలో పని చేస్తుంటాయి. ఈ అంచనాలు సెకండ్లు, మిల్లీ సెకండ్లుతో సహా చాలా ఖచ్చితంగా ఉండాలి. లేకపోతే శాటిలైట్లు అంతరిక్షంలో గ్రహాలను ఢీకొనే భయంకర విపత్తు కలిగే ప్రమాదం ఉంది. భవిష్యత్తులో గ్రహాల కదలికలు, వాటి స్థానాలను లెక్కించే ప్రక్రియలో జరిగిపోయిన కాల పరిస్థితులపై కూడా శాస్త్రవేత్తలు ఆధారపడతారు. గడచిన కొన్నివేల సంవత్సరాలలో గ్రహాలు ఏ దినాన ఏ స్థానంలో ఉన్నాయో ఖచ్చితంగా లెక్కగట్టగలిగే శక్తివంతమైన కంపూటర్లు నాసా కేంద్రంలో ఉన్నాయి. తమ వద్దగల డేటా ఆధారంగా ఈ లెక్కలు కడుతున్న సమయంలో ఒక దినాన ఒక రెడ్ సిగ్నల్ కనిపించింది. ఒకటికి రెండుసార్లు అనేకసార్లు తిరగేసినా ఈ మిస్టరీ ఏమిటో అంతుపట్టలేదు సైంటిస్టులకు. అంటే కాలగమనంలో ఒక దినము నమోదు కాకుండా పోయింది. ఇది అసాధ్యం అని శాస్త్రవేత్తలు తర్జనభర్జన పడ్డారు.

ఆ శాస్త్రవేత్తల బృందంలో ఉన్న ఒక క్రైస్తవ శాస్త్రవేత్తకు అకస్మాత్తుగా ఒక విషయం జ్ఞాపకానికి వచ్చింది. 'సండేస్కూలులో ఒక కథ చెప్పేవారు, సూర్యుడు ఒకరోజు అస్తమించకుండా ఆగిపోయాడని..' అదే సంగతి తోటి శాస్త్రవేత్తలకు చెప్పాడు. అసంభవం అని తలలు అడ్డంగా ఊపుతున్న వారికి బైబిల్ తెరచి యెహోషువ గ్రంథంలోని వాక్యం చదివి వినిపించాడు. 'యెహోవా ఇశ్రాయేలీయుల యెదుట అమోరీయులను అప్పగించిన దినమున, ఇశ్రాయేలీయులు వినుచుండగా యెహోషువ యెహోవాకు ప్రార్థన చేసెను. సూర్యుడా నీవు గిబియోనులో నిలువుము, చంద్రుడా, నీవు అయ్యాలోను లోయలో నిలువుము. జనులు తమ శత్రువుల మీద పగతీర్చుకొను వరకు సూర్యుడు నిలిచెను, చంద్రుడు ఆగెను' అను మాట యాషారు గ్రంథములో వ్రాయబడియున్నది గదా! సూర్యుడు ఆకాశ మధ్యమున నిలిచి యించుమించు ఒకనాడెల్ల అస్తమింప త్వరపడలేదు. యెహోవా ఒక నరుని మనవి వినిన ఆ దినమువంటి దినము దానికి ముందుగాని దానికి తరువాత గాని యుండలేదు (యెహోషువ 10:12-14). వాక్యం స్పష్టంగా ఉంది. కాలం తన పరుగులో ఒక దినం ఆగిందని, సూర్యుడు దేవుని మాటకు లోబడి ఒక రోజంతా అస్తమించలేదని, సత్యవాక్యమునే కంప్యూటర్లు సమర్థిస్తున్నాయి. ఆశ్చర్యచకితులైన నాసా శాస్త్రవేత్తలు మరింత పరిశోధనలు చేయగా 'ఆగిపోయిన సమయం' 23 గంటల 20 నిమిషాలు అని మాత్రమే తేలింది. ఇదేమిటి 24 గంటలు కదా ఉండాలి? అని వారు మళ్ళీ బైబిలు చూడగా ఒక చిన్నమాట వారిని మరింత అబ్బుర పరచింది. 13వ వచనం 'ఇంచుమించు ఒకనాడెల్ల అంటే ఖచ్చితంగా 24 గంటలు కాదు గాని యించుమించు అనగా 23 గంటల 20 నిమిషాలు

**...మిగతా 14వ పేజిలో**

# బైబిలు కథలు - అబ్రాహాము

పిల్లలూ బాగున్నారా? సెలవులు అన్నీ ముగించుకొని మళ్ళీ స్కూల్‌కి వెళ్తున్నారా? ఇంకా రెండు నెలల్లో ఎగ్జామ్స్ వస్తున్నాయి కదా! మరి బాగా చదువుకుంటున్నారా? మీరు ఎంత బిజీగా ఉన్నా, బైబిలు చదువుకోవడం, ప్రార్థన చేసుకోవడం మర్చిపోవద్దు. యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట జ్ఞానమునకు, తెలివికి మూలము అని సామెతలు గ్రంథములో ఉంది. సరే, మరి మనం కథలోకి వెళ్దాము.

అబ్రాముకి ఇష్మాయేలు పుట్టినప్పుడు 86 సంవత్సరాలు అని చెప్పుకున్నాం కదా! తర్వాత అబ్రాము వయస్సు 99 సంవత్సరాల వయస్సు వచ్చినప్పుడు మరలా దేవుడు అబ్రాముతో మాట్లాడతాడు. నీవు నా సన్నిధిలో నిందారహితుడవై వుండు, నేను నిన్ను ఆశీర్వదించి, నీ సంతానమును అభివృద్ధి చేస్తాను అని చెప్పి అబ్రాము పేరును అబ్రాహాముగా మారుస్తాడు.




అలాగే శారాయి పేరును శారాగా మారుస్తాడు. శారా వలన కలిగే సంతానమే నీ సంతానము అవుతుంది అని చెప్పి అబ్రాహాముని ఆశీర్వదిస్తాడు. అప్పుడు అబ్రాహాము దేవునితో 'ఇష్మాయేలుని నీ సన్నిధిలో బ్రతకనివ్వు' అని అడుగుతాడు. అప్పుడు దేవుడు 'నీ భార్యయైన శారా నీకు ఒక కుమారుని కనును, నీవు అతనికి ఇస్సాకు అని పేరు పెట్టుదువు. అతనితో నా నిబంధన స్థిరపరుస్తాను. నీ మనవి చొప్పున ఇష్మాయేలును ఆశీర్వదిస్తాను. అతను కూడా గొప్ప జనము అవుతాడు' అని చెప్తాడు. అప్పుడు అబ్రాహాము, ఇష్మాయేలు, తన ఇంట వున్న మగవారందరూ సున్నతి చేసుకుంటారు.

తర్వాత ఒకరోజు అబ్రాహాము మమ్రే దగ్గర వున్న సింధూర వనములో ఉన్నప్పుడు యెహోవా కనబడతాడు. అతను చూచినప్పుడు ముగ్గురు మనుష్యులు కనబడతారు. అప్పుడు అబ్రాహాము వారి దగ్గరకు వెళ్ళి, వారిని తన ఇంటికి తీసుకెళ్ళి ఆతిథ్యమిస్తాడు. అప్పుడు వాళ్ళు అబ్రాహాముతో 'మీదటికి ఈ కాలమున మరలా వస్తాను. అప్పుడు నీ భార్యయైన శారాకు ఒక కుమారుడు పుడతాడు' అని చెప్పినప్పుడు, వెనుక వున్న గుడారములో నుండి వింటున్న శారా 'నేను బలము ఉడిగిన దాననైన తర్వాత నాకు సుఖము కలుగునా? నా యజమానుడు కూడా వృద్ధుడే కదా' అని తనలో నవ్వుకుంటుంది. అప్పుడు దేవుడు అబ్రాహాముతో 'వృద్ధురాలనైన నేను నిశ్చయముగా ప్రసవించెదనా అని నవ్వనేల? యెహోవాకు అసాధ్యమైనది ఏదైనా ఉన్నదా?' అని అన్నప్పుడు శారా భయపడి నేను నవ్వలేదు అని అంటుంది. దేవుడు చెప్పినట్లుగానే మరుసటి సంవత్సరం శారా గర్భవతియై కుమారుని కంటుంది. అప్పుడు అబ్రాహాము తన కుమారునికి ఇస్సాకు అని పేరు పెడతాడు. ఎనిమిది రోజుల వయస్సు వచ్చినప్పుడు ఇస్సాకుకి సున్నతి చేస్తాడు. ఇస్సాకు పుట్టినప్పుడు అబ్రాహాముకి నూరు సంవత్సరాలు. శారాకి 90 సంవత్సరాలు.

ఇస్సాకు పెరిగి పాలు విడిచిన దినమందు అబ్రాహాము గొప్ప విందు ఏర్పాటు చేస్తాడు. అప్పుడు హాగరు కుమారుడైన ఇష్మాయేలు ఇస్సాకును చూచి ఎగతాళి చేస్తాడు. అది చూసిన శారా అబ్రాహాముతో 'ఈ దాసిని దీని కుమారుని వెళ్ళగొట్టుము, ఈ దాసి కుమారుడు నా

కుమారుడైన ఇస్సాకుతో వారసుడై ఉండడని' చెప్తుంది. అప్పుడు అబ్రాహాము ఇష్మాయేలు విషయం చాలా బాధ పడతాడు. అప్పుడు దేవుడు అబ్రాహాముతో 'శారా చెప్పినట్లు విను' అని చెప్పినప్పుడు అబ్రాహాము హాగరును, ఇష్మాయేలును పంపించివేస్తాడు.

హాగరు ఇష్మాయేలును తీసుకొని బెయేర్షెబా అరణ్యంలో అటు ఇటు తిరుగుతున్నప్పుడు అక్కడ వాళ్ళు తెచ్చుకున్న నీళ్ళు అయిపోతాయి. అప్పుడు హాగరు ఈ పిల్లవాని చావు నేను చూడలేను అనుకొని పిల్లవాడిని ఒక పొద క్రింద ఉంచి దూరంగా వెళ్ళి ఏడుస్తూ ఉంటుంది. అప్పుడు దేవుని దూత ఆమెకు కనబడి 'హాగరూ, ఎందుకు ఏడుస్తున్నావు, దేవుడు ఈ చిన్నవాని మొఱ విన్నాడు. వెళ్ళి చిన్నవాడిని లేపు, దేవుడు వానిని గొప్ప జనముగా చేస్తాడు' అని చెప్తుంది. దేవుడు హాగరు కన్నులు తెరిచినప్పుడు, హాగరుకి నీటి ఊట కనిపిస్తుంది. అప్పుడు వారు నీళ్ళు త్రాగి, ఆ ప్రదేశంలోనే నివసిస్తారు. ఇష్మాయేలు పెరిగి పెద్దవాడైనప్పుడు హాగరు ఐగుప్తు దేశము నుండి ఒక స్త్రీని తీసుకొచ్చి ఇష్మాయేలుకు పెండ్లి చేస్తుంది.

ఆ తరువాత దేవుడు అబ్రాహామును పరిశోధిస్తాడు. దేవుడు అబ్రాహాముతో 'నీకు ఒక్కడైయున్న నీ కుమారుడైన ఇస్సాకును తీసుకొని మోరియా దేశమునకు వెళ్ళి అక్కడ నేను చెప్పబోయే పర్వతము మీద నాకు దహనబలిగా అర్పించు' అని చెప్తాడు. తెల్లవారినప్పుడు అబ్రాహాము తన కుమారుడైన ఇస్సాకును, తన పనివారిలో ఇద్దరిని, దహనబలికి కట్టెలను తీసుకొని దేవుడు చెప్పిన చోటుకి వెళ్తాడు. బయలుదేరిన తర్వాత మూడోరోజు వాళ్ళు దేవుడు చెప్పిన పర్వతము దగ్గరకి వెళ్ళినప్పుడు అబ్రాహాము పనివారితో 'మీరు గాడిదతో ఇక్కడే ఉండండి, మేము అక్కడికి వెళ్ళి దేవునికి మ్రొక్కి మరలా వస్తాము' అని చెప్పి దహనబలి కట్టెలను ఇస్సాకు మీద పెట్టి, నిప్పు, కత్తి తీసుకొని ఆ పర్వతము మీదకు వెళ్తారు. దారిలో ఇస్సాకు అబ్రాహాముతో 'నా తండ్రీ, నిప్పును కట్టెలును ఉన్నవిగాని, దహనబలికి గొఱ్ఱెపిల్ల ఏది' అని అడుగగా, అప్పుడు అబ్రాహాము 'నా కుమారుడా, దేవుడే దహనబలికి గొఱ్ఱెపిల్లని చూచుకొనును' అని చెప్తాడు. అప్పుడు వారు పర్వతము మీదకు వెళ్ళిన తర్వాత అబ్రాహాము కట్టెలను పేర్చి తన కుమారుడైన ఇస్సాకును బంధించి, ఆ కట్టెల మీద పడుకోబెట్టి తన కుమారుని వధించటానికి కత్తి ఎత్తుతాడు. అప్పుడు దేవుడు పరలోకము నుండి 'అబ్రాహామా, అబ్రాహామా, ఆ చిన్నవాని మీద చెయ్యి వేయకుము. అతనినేమియు చేయకుము. నీకు ఒక్కడైయున్న నీ కుమారుని నాకియ్యటానికి వెనుక తీయలేదు కాబట్టి నీవు దేవునికి భయపడువాడవని యిందువలన నాకు కనబడుచున్నది' అని అంటాడు. అప్పుడు అబ్రాహాము చూచినప్పుడు పొదలో కొమ్ములు చిక్కుకొని ఉన్న గొఱ్ఱెపిల్ల కనబడుతుంది. అప్పుడు అబ్రాహాము వెళ్ళి ఆ గొఱ్ఱెపిల్లను తీసుకొని తన కుమారుడైన ఇస్సాకుకు బదులుగా దానిని బలి ఇస్తాడు. అప్పుడు అబ్రాహాము ఆ చోటికి 'యెహోవా యీరే' అని పేరు పెడతాడు. ఆ మాటకి 'యెహోవా చూచుకొనును' అని అర్ధము.

తరువాత దేవుడు పరలోకము నుండి అబ్రాహాముతో 'నీ ఒక్కడైయున్న నీ కుమారుని నాకు ఇయ్యడానికి వెనుక తీయలేదు కాబట్టి నేను నిన్ను ఆశీర్వదించి ఆకాశ నక్షత్రములవలెను, సముద్రతీరమందలి ఇసుక రేణువుల వలెను నీ సంతానమును నిశ్చయముగా విస్తరింప చేస్తాను' అని చెప్తాడు. అప్పుడు అబ్రాహాము, ఇస్సాకు క్రిందకి దిగి తన పనివారితో కలిసి బెయేర్షెబాకు వచ్చి అక్కడ నివసిస్తారు.

పిల్లలూ! కథ మొత్తం విన్నారుగా. గత మూడు పత్రికల లోని కథ మొత్తాన్ని మళ్ళీ ఒకసారి చదవండి. అబ్రాహాము దేవునికి ఎంతగా లోబడ్డాడో, దేవుని మాటకు ఎంత విలువ ఇచ్చాడో మనం కూడా దేవునికి అంతగా లోబడాలి. అప్పుడు దేవుడు అబ్రాహాములాగా మనల్ని కూడా ఆశీర్వదిస్తాడు. అబ్రాహాము యొక్క విశ్వాసాన్నిబట్టి ఆయన విశ్వాసులకు తండ్రి అని పిలువబడ్డాడు. అబ్రాహాములాగా మనం కూడా దేవుని యందలి విశ్వాసము కలిగి ఉండాలి. ఇస్సాకులాగా మీకు కూడా మీ తల్లిదండ్రులకి లోబడి ఉండండి. పెద్దలను గౌరవించండి. వచ్చే నెలలో మనం ఇస్సాకును గురించి తెలుసుకుందాము. దేవుడు మిమ్మును ఆశీర్వదించును గాక!

# దేవుడు తీసుకెళ్ళిన మా అన్న

**శ్రీమతి బి. విమలారెడ్డి, హైదరాబాదు**

2009 సెప్టెంబరు 2వ తారీఖున మనఆంధ్ర రాష్ట్రంలోని అత్యంత ప్రియమైన వ్యక్తిని మనము పోగొట్టు కున్నాము కాని ఆయన దేవునికి అత్యంత ప్రియమైన వాడు. కాబట్టి ఆయనను మన పరమదేవుడు తన మహిమలోకంలోకి స్వయంగా వచ్చి తోడ్కొని వెళ్ళాడు. అంత ఖచ్చితంగా ఎలా చెప్పగలుగుతున్నాను అనుకుంటు న్నారా! నేను ఆయన స్వంత చెల్లిని కాబట్టి, ఆ సమయంలో జరిగిన కొన్ని సంఘటనలు మీతో పంచు కోవాలనుకుంటున్నా.

2వ తారీఖు మధ్యాహ్నం 12.30గంటలకు సి.యం. గారింట్లో మామూలుగా బుధవారం రోజు జరిగే ప్రార్ధన ముగించుకొని ఇంటికివచ్చాను. వెంటనే మా అబ్బాయి వచ్చి టీ.వి.లో మామ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ జాడ తెలియడం లేదని చెప్తున్నారని చెప్పినప్పుడు నేను సీరియస్‌గా తీసుకోలేదు. కాసేపు దేవునికి స్తుతులు చెప్దాంలే, ఎక్కడున్నా సురక్షితంగా దేవుడు కాపాడుతాడులే అనే ఆలోచనతో దేవుని వేయి నామాల పుస్తకము చదువు కుంటూ దేవుని స్తుతించడము మొదలు పెట్టా. ఏ కష్టమొచ్చినా ఈ విధంగా చేయడము మా అలవాటు. ఆ తర్వాత సి.యం. గారింటికి ఫోన్ చేస్తే వదిన కూడా ఆ పనే చేస్తుందని తెలిసింది. కాని అప్పటికే అన్న ప్రభువునందు నిద్రించారనే సంగతి మాకు తెలియదు. ప్రార్థించడము, స్తుతించడము పూర్తిఅయ్యాక సి.యం. గారింటికి బయలుదేరాను. కలిసి ప్రార్థించుకుందామనే ఉద్దేశంతో నేను అక్కడికి 2 గంటల ప్రాంతంలో చేరాను. అప్పటి నుండి 3వతేది మధ్యాహ్నం వరకు ప్రార్ధనా గదిలో ప్రార్థిస్తూనే ఉన్నాము. టీ.వీ.లు చూడలేదు గాని! దేవుని వైపు చూస్తూ ఉన్నాము. ఏదైనా అద్భుతము జరుగు తుందేమోనని, చివరిక్షణం వరకూ దేవునితో ప్రార్ధనలో పోరాడాము. యేసుప్రభువు లాజరును లేపినట్లు, అన్నను మృతులలో నుండి లేపమని గోజాడాము కాని దేవుని చిత్తము కాలేదు. **యోహాను 11:25,26.** ప్రకారము "అందుకు యేసు – పునరుత్థానమును, జీవమును నేనే; నాయందు విశ్వాసముంచు వాడు చనిపోయినను బ్రతు కును; బ్రదికి నాయందు విశ్వాసముంచు ప్రతివాడును ఎన్నటికి చనిపోడు" ఈ వాక్యము ద్వారా మేము ఆదరణ పొందుకున్నాము.

మన ప్రభువు "ఆదరణ కర్త" అనే విషయాన్ని మేమంతా రుచిచూచి తెలుసుకున్నాము. దేవుడు తన గొప్ప ప్రేమచేత మాకు ఆదరణ కలుగజేయుటకై కొన్ని అద్భుతకార్యాలను మాకు చూపాడు. ఆ సంగతులను మీకు తెలియజేయాల్సిన అవసరము ఎంతైన ఉంది. ఎందుకంటే మనము "దేవుని స్తుతించుట మంచిది" అనియు "ఆయన చేసిన మేళ్ళను మరువకుము" అనియు దావీదు రాజు చెప్పియున్నాడు.

2వ తేది సాయంత్రము మేము ప్రార్ధనలో ఉన్నప్పుడు మా వదిన విజయలక్ష్మి గారికి ప్రభువు ఒక దర్శనము చూపాడు. ఆ దర్శనములో ఆమె యేసుప్రభువు అన్నతోపాటు నడిచి రావడం చూసింది. ప్రభువు తన భర్తను తనకు అప్పగించడానికి వస్తున్నాడని అనుకొంది. కాని తీసికెళ్ళడానికి వస్తున్నాడని అప్పుడు గ్రహించలేదు.

ఆ తర్వాత 4వ తేదిన ఆయన భూస్థాపన కార్యక్రమ మంతా దేవుని మహిమార్థమై జరిగింది. దేవుని మహిమ పరచినవారిని దేవుడు మహిమ పరుస్తాడు. అనే వాక్య ప్రకారము దేవుడు అన్నను మరణంలో కూడా మహిమ పరచాడు. ఏ గొప్ప దేశనాయకునికి కూడా జరగనంత గొప్పగా ఆ కార్యక్రమము జరిగింది. లక్షలాదిప్రజలు కాలినడకన ఇడుపులపాయ తోటకు రావడము చూసి

మేము విశ్రాంతినొందాము. గొప్ప రోదనలు, తోపులాటల మధ్య భూస్థాపితం చేయబడ్డాడు. ప్రపంచ వ్యాప్తంగా 28 దేశాల టీ.వీ. వాళ్ళు వచ్చి ఆ కార్యక్రమాన్ని వారి వారి దేశాల్లో ప్రసారం చేశారు. ఈ కార్యక్రమం పూర్తి అయిన గంటకు ఆ ప్రాంతంలో మాత్రమే 5 నిమిషాల పాటు పెద్ద వర్షము కురిసి, ఆకాశంలో ఒక ధనస్సు వెలసింది. "నా వాగ్దాన పుత్రుడు ఇతడు" అని దేవుడు మనకు చెప్పినట్లుగా ఆ ధనస్సు వచ్చింది. ఆ రోజు రాత్రి 11 గంటల సమయంలో అన్ని మొబైల్ ఫోన్‌లలో యస్సెమెస్ వచ్చాయి. "ఒకసారి ఆకాశంలో జరుగుతున్న అద్భుతము చూడండి" అని మా చేతుల్లో ఫోన్‌లు లేక మేము చూడలేక పోయాము కాని తర్వాత రోజు అందరూ చెప్పిన సంగతులనుబట్టి తెలిసికొన్న విషయమేమంటే ఆ రోజు ఆకాశం చల్లగా ఉంది. నిండు పౌర్ణమి చంద్రుని చుట్టూ, ఒక పెద్ద ప్రకాశమైన వెలుగు, ఆ వెలుగులో ఒక నక్షత్రము కనబడింది. దానియేలు 12:4లో చెప్ప బడిన ప్రకారం "నీతి మార్గము ననుసరించి నడిచికొను నట్లు ఎవరు అనేకులను త్రిప్పుదురో వారు నక్షత్రమువలె నిరంతరమున ప్రకాశించెదరు" అనే ఆ నక్షత్రముగా వెలసినాడనే విషయము తెలిసికొని ఆదరణ పొందాము. ఈ గొప్ప అద్భుతాల ద్వారా అన్న దేవునికి అత్యంత ప్రియమైనవాడిగా తన శాశ్వత గృహానికి వెళ్ళిపోయాడని తెలిసింది. లూకా 1:23లో వ్రాయబడిన ప్రకారము "అతడు సేవచేయు దినములు సంపూర్ణ మైనప్పుడు తన ఇంటికి వెళ్ళెను". భూస్థాపిత కార్యక్రమం అయిన మరుసటి రోజు మా వదిన అన్న సమాధి దగ్గరకు వెళ్ళి ఏడుస్తుండగా అన్న స్వరము పరిశుద్ధాత్మ దేవుని స్వరంతో కలిసి "నేను నీతో ఉన్నాను, నేను నీతో ఉన్నాను, ధైర్యముగా ఉండు" అనే మాటలు పదేపదే వినబడడము ద్వారా వదినకు ఆదరణ దొరికింది. ఆ మాటలు వదిన ఆందోళన చెందినపుడు అన్న ఎప్పుడూ అనే మాటలు కాబట్టి, ఆ మాటలు అన్నే అంటున్నాడనే భావనతో ఆమె ఆదరించబడింది.

నేను మారుమనస్సు పొంది ప్రభువు మార్గములో నడవడము మొదలుపెట్టాక, ఈ మార్గములోని శాంతి, సమాధానము, సంతోషము, అనుభవించాను. ఇప్పుడు మా కుటుంబమంతా ఆయనను ఆదరణకర్తగా గుర్తించి, ఆదరణ పొందుకుంటున్నాము. లక్షలాది ప్రజల ప్రేమను పొందిన అన్న ఎందుకిలా అకాల మరణము చెందారు. అనే ప్రశ్న అందరి మనస్సుల్లో వచ్చింది. చాలామంది దైవజనులు మాకు ఎన్నో ఆదరణ వాక్యాలు బైబిలునుండి మాకు అందజేశారు. అపో.కార్య. 1:7. ప్రకారము "కాలములను సమయములను తండ్రి తన స్వాధీన మందుంచుకొనియున్నాడు; వాటిని తెలిసికొనుట మీపని కాదు". ప్రతి పని ఆయన ప్రణాళిక ప్రకారమే జరుగు తుంది. మనము చేయవలసినది. ఆయన వాక్యము ద్వారా ఆదరణ పొందుట మాత్రమే. సామెతలు14:32లో మరణకాలమందు నీతిమంతునికి ఆశ్రయము కలదు అని వాక్యము చెపుతుంది.

ఏర్పాటు చేయబడిన ప్రజలకు దేవుడు ఏర్పాటు చేసిన స్థలమే పరలోకం. "దేవుడు దేనికి శిల్పియు నిర్మాణకుడునై యున్నాడో పునాదులుగల ఆ పట్టణముకు ఆయన వెళ్ళి పోయాడన్న సత్యము తెలిశాక మేమంతా ఎంతో ఆదరణ పొందాము" ఒక పాస్టరుగారు చెప్పిన మాటలు నాకెంతో నచ్చాయి. మనము దేవుని చిత్తానుసారంగా ఒక్కొక్క మంచిపని చేసినప్పుడు మన శాశ్వత గృహనిర్మాణానికి అవి బంగారు ఇటుకలుగా వాడబడుతాయి. మన వై.యస్. ఆర్. గారు చాలా మంచి పనులు చేసి, ఎక్కువ ఇటుకలు పోగుచేసి కొన్నాడు. కాబట్టి ఆయన గృహ నిర్మాణము తొందరగా పూర్తి అయింది. కాబట్టి, తన నూతన గృహ ప్రవేశానికి వెళ్ళిపోయాడు అని చెప్పినప్పుడు చాలా గర్వంగా ఫీల్ అయ్యాము. ఇలాంటి జీవితాలు మనమంతా జీవిద్దామని మనము కూడా తీర్మానము చేసుకుందామా ! దేవుని మహిమార్థము జీవిస్తూ, దేవునికి ఇష్టమైన బిడ్డలుగా, తయారవ్వాలని మనము ప్రార్థించుకొందాము. ఆమేన్ !

# లోకంతీరు

**(పుట్టుక చావు మధ్య సంబరం)**

**"నీ చేతిపనియైన నీ ఆకాశములను నీవు కలుగజేసిన చంద్రనక్షత్రములను నేను చూడగా నీవు నరపుత్రుని దర్శించుటకు వాడేపాటివాడు? దేవునికంటె వానిని కొంచెము తక్కువ వానిగా చేసియున్నావు. మహిమ ప్రభావములతో వానికి కిరీటము ధరింపజేసియున్నావు. నీ చేతి పనుల మీద వానికి అధికారమిచ్చి యున్నావు" కీర్తనలు 8:3-6.**

మనిషి ఈ లోకంలో జీవించినంత కాలంలో దేవునికి తన జీవితం మీద ఇచ్చే అధికారం చాలా తక్కువ. తనకు అసాధ్య మైన పరిస్థితుల్లో ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో మాత్రమే దేవున్ని ఆశ్రయించటం జరుగుతుంది. ఎక్కువగా నయంకాని జబ్బుల గురించో, బిడ్డలు లేకపోతేనో, చావు బ్రతుకుల మధ్య వుంటేనో దేవుని దగ్గరకు వస్తారు. చాలామంది అపోహ కూడా అదే, ఎంతో అవసరమైతే తప్ప దేవుని దగ్గరకు వెళ్ళకూడదేమో అను కుంటారు. దేవున్ని చర్చి వరకే పరిమితం చేస్తారు. వారానికి ఒక్కరోజు చర్చికి వెళ్ళి, కళ్ళు మూసుకొని ప్రార్ధన చేసు కొని, ఆ వారంలో వాళ్ళు చేసిన పాపాలు ఒప్పుకొని, చందా వేసి రావడంతో దేవునితో వాళ్ళకున్న సంబంధం ముగుస్తుంది. మళ్ళీ వారం తర్వాత దేవుని దగ్గరకు వెళ్తారు. ఈ లోపల అనుకోని అవాంతరం ఏదైనా వస్తే తప్ప దేవుడు గుర్తుకు రాడు. అయితే మనిషి ఎలా ఉండాలని దేవుడు కోరుకుంటున్నాడు? ***"కాబట్టి మీరు ఈ నా మాటలను మీ హృదయములోను, మీ మనస్సులోను ఉంచుకొని వాటిని మీ చేతుల మీద సూచనలుగా కట్టుకొనవలెను. అవి మీ కన్నుల నడుమ బాసికములుగా ఉండవలను. నీవు నీ యింట కూర్చుండునప్పుడు, త్రోవను నడుచు నప్పుడు, పండుకొనునప్పుడు, లేచునప్పుడు వాటిని గూర్చి మాటలాడుచు, వాటిని మీ పిల్లలకు నేర్పి నీ యింటి ద్వార బంధముల మీదను, నీ గవునుల మీదను వాటిని వ్రాయ వలెను" ద్వితీయో. 11:18-20.*** ఈ వాక్య ప్రకారము చూస్తే మనిషి దేవుని గూర్చి ఆలోచించని సమయమే పేర్కొనలేదు. కూర్చున్నప్పుడు, నడుచునప్పుడు, పండుకొనునప్పుడు, లేచునప్పుడు వాటిని గూర్చి మాట్లాడాలి అంటే అర్ధం, దేవుడు ఎప్పుడూ మన హృదయము లోనే ఉండాలి అని దేవుడు కోరుకుంటున్నాడు. మరి నేటి కాలంలో అది జరుగుతుందా? సామాన్యుల సంగతి సరే, సంఘాన్ని నడిపిం చాల్సిన సంఘ కాపరులు గాని, సువార్తికులు గాని అలా చేస్తున్నారా?

> **పుట్టుక**
>
> **దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించి వాని నాసికా రంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను (ఆది.2:7)**

తన గురించే మనిషి ఆలోచించాలి అని దేవుడు కోరుకుంటుంటే, మరి మనిషి ఏం కోరుకుంటున్నాడు? తన గురించే తాను ఆలోచించుకుంటున్నాడు. ప్రతిదీ తనకు అనుకూలంగా జరగాలని, ప్రతి మేలు తనకే జరగాలని కోరుకుంటున్నాడు. స్వార్ధం మనిషిని దేవుని నుండి దూరం చేస్తుంది. 'నేను' 'నాది' అనుకోవడం వలన మనిషి జీవితంలో దేవునికి ప్రాముఖ్యత లేకుండా పోతుంది. మనిషి తల్లి గర్భంలో నుండి పరిపూర్ణ ఆరోగ్యవంతుడుగా జన్మిం చిన తర్వాత 'నేను' అనుకొనేంత వయస్సు వచ్చే వరకు జీవించి వుండ టమే దేవుని కృప. శరీరములోని అవయవాలన్నీ సరైన స్ధానంలో వుండి సరిగ్గా పనిచేయగలగటమూ దేవుని కృపే. కుంటివారిగా, గ్రుడ్డివారిగా, మూగవారిగా, చెవిటివారిగా, బుద్ధిమాంద్యము గలవారిగా పుట్టించకుండా వుండటం

దేవుని కృపే కదా! ***"మానవునకు నోరిచ్చినవాడు ఎవడు? మూగవానినేగాని చెవిటివానినేగాని దృష్టిగల వానినేగాని గ్రుడ్డివానినేగాని పుట్టించిన వాడెవడు? యెహోవానైన నేనే గదా!" నిర్గమ.4:11.*** మరి దేవుడు తన కృపాకని కరములతో మనిషిని పరిపూర్ణ మానవునిగా పుట్టించిన తర్వాత, ఆ మనిషి తను వ్యక్తిగతంగా ఆ స్థాయికి, అంటే 'నేను' అనుకొనగలిగే స్థాయికి రావడానికి దేవుడే కారణము అని గుర్తెరగక పోవడం వలన 'నేను' అన్న స్థాయిని తనకు తాను అన్వయించుకుంటున్నాడు. అంటే ఆ 'నేను' అనుకొన గలిగే స్థాయికి రావడానికి తనే కారణం అనుకుంటున్నాడు.

'నేను' అనుకొనే స్థాయికి వచ్చినప్పటి నుండి మనిషి జీవితం ప్రారంభమవుతుంది. అప్పటి నుండి తన జీవితానికి సంబంధించి భవిష్యత్ ప్రణాళికలు వేసుకుం టుంటాడు. ఏమి చదవాలి? ఏమి పని చేయాలి? ఏలాంటి వారిని పెళ్ళి చేసుకోవాలి? ఎలాంటి ఇల్లు కట్టాలి? డబ్బు ఎలా కూడ బెట్టాలి? చనిపోయే వరకు చీకూ చింతా లేని జీవితం ఎలా జీవించాలి? అన్న ప్రణాళికలు వేసుకోవడంతోనే జీవితం మొత్తం సరి పోతుంది. ఒక్కొక్కరు ఒక్కో నిర్ణయం తీసు కుంటారు. కొంతమంది బాగా చదివి, మంచి ఉద్యోగం చేస్తూ, డబ్బు సంపాదించి, పెళ్ళి చేసుకొని, ఇల్లు కట్టుకొని, డబ్బు కూడబెట్టుకొని దిగులు చింతా లేకుండా ఉండాలని కోరుకుంటారు. అలాగే కొంత మంది వ్యాపారం చేసి ఇవన్నీ పొందాలి అనుకుంటారు. కష్టపడి సంపాదించటం ఇష్టంలేని వారు అక్రమ మార్గాల ద్వారా డబ్బు సంపాదించి ఇవన్నీ పొందాలనుకుంటారు. కాబట్టి మనిషి అంతిమ లక్ష్యం సుఖవంతమైన జీవితం జీవించటం. అందుకు మనిషి ఎన్నుకొనే మార్గం డబ్బు. దేవుడు తనకు ప్రత్యామ్నాయంగా సృష్టించుకున్న డబ్బు వైపే మనిషి మొగ్గు చూపుతున్నాడు. అందుకు కారణం మనిషి దేవుడిని హృదయపూర్వకంగా నమ్మక పోవడమే.

మనిషికి విలువ ఇవ్వడానికి దేవునికి ఎలాంటి కారణం లేదు. కేవలం తన ప్రేమనుబట్టి, కృపనుబట్టి, జాలినిబట్టి మాత్రమే మనిషికి దేవుడు ఎంతో విలువ ఇస్తున్నాడు. ఎంత విలువ ఇస్తున్నాడంటే ఒక మనిషి మొరనుబట్టి భూమిని ఒక రోజంతా తిరగనివ్వకుండా చేశాడు (యెహోషువ 10:12-14). అయితే దేవుడు మనిషికి ఎంత విలువ ఇచ్చాడో బైబిల్లో వ్రాయబడిన ఈ వాక్యాన్ని బట్టి చూస్తే అర్థమవుతుంది "నీ చేతిపనియైన నీ ఆకాశములను నీవు కలుగజేసిన చంద్రనక్షత్రములను నేను చూడగా నీవు నరపుత్రుని దర్శించుటకు వాడేపాటివాడు? దేవునికంటె వానిని కొంచెము తక్కువ వానిగా చేసియున్నావు. మహిమ ప్రభావములతో వానికి కిరీటము ధరింపజేసియున్నావు. నీ చేతి పనుల మీద వానికి అధికారమిచ్చి యున్నావు" కీర్తనలు 8:3-6. అయితే వాస్తవానికి ఈ భూమి మీద మనిషి స్థితి ఏంటి? బైబిలు ప్రకారం చూస్తే మనిషి యొక్క స్థితి ఈ విధంగా వర్ణింప బడింది. "సర్వశరీరులు గడ్డిని పోలినవారు" (1పేతురు 1:24) "మనుష్యులు వట్టి నీడ వంటివారై తిరుగులాడుదురు" (కీర్తనలు 39:6), "మీ జీవమేపాటిది? మీరు కొంత సేపు కనబడి అంతలో మాయమైపోవు ఆవిరి వంటివారే" యాకోబు 4:14. "మనుష్యుడు ఏపాటివాడు? అతని ఘనపరచనేల? అతని మీద నీవు మనస్సు నిలుపనేల?" యోబు 7:17. ఇదీ భూమి మీద మనిషి యొక్క పరిస్థితి. అయితే మనిషి తన స్థితి ఏంటో తెలుసుకోలేక, ఈ గడ్డివంటి, నీడ వంటి, ఆవిరివంటి జీవితానికి అత్యున్నతస్థానం కల్పించు కొని దేవుని కృపలేనిదే తనకు బ్రతుకు లేదు అని గ్రహించకుండా చివరికి దేవుడే లేదు అన్న స్థితికి దిగజారిపోయాడు. ఇలాంటి మనిషి భూమి మీద బ్రతకడానికి పడే పాట్లకు ఎవరు కారణం? తనకు జరిగే కీడుకి, అనర్థాలకి ఎవరు కారణం? ఖచ్చితంగా ఎవరికి వారే కారణం. అందులో ఏ మాత్రం అనుమానం లేదు. దేవున్ని హృదయ పూర్వకంగా నమ్మలేకపోవడమే ముఖ్యమైన కారణం.


**(ఇంకావుంది)**

**చావు**

**ఏలయనగా నేల నుండి నీవు తీయబడితివి; నీవు మన్నే గనుక తిరిగి మన్నైపోదువని చెప్పెను (ఆది.3:18)**

## ఈ నెల ప్రశ్న - ఫిబ్రవరి-2017

**మోషే తల్లిదండ్రుల పేర్లు ఏమిటి?**
(నిర్గమకాండము)
(రెఫరెన్సు తప్పని సరిగా ఉండాలి)




మీ జవాబు ఈ నెల 20వ తేదీ లోపు మీ పేరు, పత్రిక సీరియల్ నంబరుతో 9440217726 నంబరుకి **SMS** ద్వారా పంపించాలి. సరైన సమాధానం పంపిన వారిలో 'లక్కిడిప్' ద్వారా ఒకరిని ఎంపిక చేసి వారికి రూ.125/-లు విలువ చేసే **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అనే 1000 పాటలు ఉన్న పుస్తకము బహుమతిగా ఇవ్వబడుతుంది. అయితే ఈ అవకాశం **'చందాదారులకు మాత్రమే'**. అనగా చందా చెల్లించిన వారు మాత్రమే ఈ ప్రశ్నకు జవాబు పంపించాలి. 20వ తేది లోపు చందా చెల్లించే వారు కూడా పాల్గొనవచ్చును.

**జనవరి నెల ప్రశ్నకు జవాబు పంపించిన వారు**

1) వై.కె.సత్యసారధి, హైదరాబాద్ 2) కె. సుభద్ర, విజయవాడ, కృష్ణాజిల్లా 3) శ్రీమతి వి.శారాభాయి, భీమవరం, 4) కొట్టె కమల్, శ్రీరాంపురం, ఆదిలాబాద్ 5) డి. సుమన్, రుద్రాంగి, కరీంనగర్‌జిల్లా 6) బి. ఎస్తేర్‌రాణి, గోగులమూడి, గుంటూరు జిల్లా 7) యం. శ్రీకర్‌కుమార్, జుజ్జూరు, వీరులపాడు(మం), కృష్ణాజిల్లా 8) ప్రత్తి అనిత, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం జిల్లా 9) వి. యోహాను, వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లా 10) టి. చిన్నా, గొల్లపాలెం, మల్కీపురం (మం), తూ.గో.జిల్లా 11) ఎన్. ప్రేమలత, కడప 12) ఆర్. ఇన్నయ్య, గుంతకల్లు 13) కె. లక్ష్మిప్రియ, ఒంగోలు

లక్కిడిప్ ద్వారా **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అను పాటల పుస్తకమును బహుమతిగా పొందిన వారు :
**ఆర్. ఇన్నయ్య, గుంతకల్, అనంతపురంజిల్లా**

**బైబిల్ క్విజ్ - 25 ప్రశ్నలకు జవాబులు వ్రాసిన వారు :**

**డి. జ్యోతి,** వాదలకుంట, గోపాలపురం (మం), ప.గో.జిల్లా
**పి. చిన్నారావు,** విజయవాడ, కృష్ణా జిల్లా
**యం. సలోమి,** రంగన్నపల్లి, వెలిగండ్ల (మం), ప్రకాశంజిల్లా
**టి. సుమలత,** రంగన్నపల్లి, వెలిగండ్ల (మం), ప్రకాశంజిల్లా
**టి. రూతమ్మ,** రంగన్నపల్లి, వెలిగండ్ల (మం), ప్రకాశంజిల్లా
**పి. అనిత,** ఇచ్ఛాపురం, శ్రీకాకుళంజిల్లా
**బి.ఎస్తేర్‌రాణి,** గోగులమూడి, పెదనందిపాడు(మం), గుంటూరుజిల్లా
**కె. ఉజ్జీవరాజు,** వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లా
**వి. యోహాను,** వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లా
**యం. నరేష్,** చీమలమర్రి, చీమకుర్తి(మం) ప్రకాశం జిల్లా
**కె.సుభద్ర,** కస్తూరిభాపేట, విజయవాడ, కృష్ణా జిల్లా
**టి. చిన్నా,** గొల్లపాలెం, మల్కీపురం (మం), తూ.గో.జిల్లా
**జి. రోజమ్మ,** పేరాల, వేటపాలెం(మం), ప్రకాశంజిల్లా
**కె. ప్రేమారూత్,** నగరంపాలెం, గుంటూరు
**ఎన్. ప్రేమలత,** తిలక్‌నగర్, కడప, వైయస్సార్ కడపజిల్లా
**యం.శ్రీకర్‌కుమార్,** జుజ్జూరు, వీరులపాడు(మం), కృష్ణాజిల్లా
**శ్రీమతి వి.శారాభాయి,** భీమవరం, ప.గో.జిల్లా
**ఆర్.జయమ్మలాబాను,** గుంతకల్, అనంతపురంజిల్లా
**కె. కమల్,** శ్రీరాంపూర్, మంచిర్యాల(మం) ఆదిలాబాద్ జిల్లా
**ఆర్.లూథియ,** గోగులమూడి, పెదనందిపాడు(మం) గుంటూరుజిల్లా
**కె.అరుణ,** చీమలపాడు, ఎ.కొండూరు(మం) కృష్ణాజిల్లా
**ఆర్. ఇన్నయ్య,** గుంతకల్, అనంతపురంజిల్లా

లక్కిడిప్ ద్వారా **"నా స్నేహితుడు"** అను పుస్తకమును బహుమతిగా పొందిన వారు :
**జి. రోజమ్మ, పేరాల, వేటపాలెం(మం), ప్రకాశంజిల్లా**

## బైబిల్ క్విజ్ - 25 జవాబులు

**1.** అతల్యా (2దినవృత్తా.23:12,13) **2.** 130 సం॥లు (24:15) **3.** అమజ్యా (25:27) **4.** ఉజ్జియా (26:19) **5.** అమ్మోనీయులు (27:5) **6.** ఆహాజు (28:27) **7.** గాదు (29:25) **8.** 2వ నెల 14వ దినము (30:15) **9.** ఇమ్నా (31:14) **10.** గిహోను (32:30) **11.** 22 ఏండ్లు (33:21) **12.** షల్లూము (34:22) **13.** యోషీయా (35:23,24) **14.** 70 సం॥లు (36:19-21) **15.** మిత్రిదాతు (ఎజ్రా 1:8) **16.** 652 (2:60) **17.** 20 సం॥లు (3:8) **18.** 2వ సం॥ము వరకు (4:24) **19.** బబులోను రాజైన కోరేషు (5:13) **20.** మొదటి నెల 14వ దినమున (6:19)



# అక్షరయజ్ఞం

## బైబిల్ క్విజ్ - 26

ఎజ్రా 7 నుండి ఎస్తేరు 3 వరకు



శ్రీమతి కె. ప్రసన్న పరాక్రమ్

1. ఎజ్రా తండ్రి పేరు ఏమిటి? (ఎజ్రా 7వ అధ్యాయం)
2. లేవీయులు చేయవలసిన సేవలో తోడ్పడుటకై నెతీనీయులలో ఎంత మంది వచ్చిరి? (8 అ)
3. ఎజ్రా విభ్రాంతిపడి ఎప్పటి వరకు కూర్చుండెను? (9అ.)
4. అశాహేలు కుమారుని పేరు ఏమిటి? (10 అ.)
5. నెహెమ్యా తండ్రి పేరు ఏమిటి? (నెహెమ్యా 1 అ.)
6. అర్తహషస్త ఏలుబడిలో ఏ సంవత్సరము, ఏ నెలలో రాజు నెహెమ్యాతో మాట్లాడెను? (2 అ.)
7. ఊరియా కుమారుని పేరు ఏమిటి?(3 అ.)
8. గోడ కట్టుచున్న సమాచారము విని యూదులను ఎగతాళి చేసినది ఎవరు? (4 అ.)
9. నెహెమ్యా నిమిత్తము ప్రతిదినము ఎన్ని గొఱ్ఱెలు సిద్ధము చేయబడెను? (5 అ.)
10. దెలాయ్యా తండ్రి పేరు ఏమిటి? (6 అ.)
11. బాబేలు రాజు ఎవరు? (7 అ.)
12. ఏ మాసపు ఉత్సవకాలమందు ఇశ్రాయేలీయులు పర్ణశాలలో నివాసము చేయవలెను? (8 అ.)
13. బాషాను రాజు ఎవరు? (9 అ.)
14. దేవుని మందిరపు సేవ నిమిత్తం సంవత్సరానికి ఎంత వెండి ఇచ్చెదమని నిబంధన చేసుకున్నారు?(10 అ.)
15. జిఖ్రీ కుమారుని పేరు ఏమిటి? (11 అ.)
16. ఆసాపు కుమారుని పేరు ఏమిటి? (12 అ.)
17. ఏ దేశస్థులు యెరూషలేములో చేపలు అమ్ముచుండిరి? (13 అ.)
18. అహష్వేరోషు హిందూ దేశము నుండి కూషు వరకు ఎన్ని సంస్థానములను ఏలెను? (ఎస్తేరు 1 అ.)
19. మొర్దెకై తండ్రి పేరు ఏమిటి? (2 అ.)
20. హామాను తండ్రి పేరు ఏమిటి? (3 అ.)

### -: గమనిక :-

మీ జవాబులను **SMS/Whatsapp/E-mail** ద్వారా కూడా పంప వచ్చును. **SMS/Whatsapp** ద్వారా పంపేవారు మీ పేరు, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరుతో **"బైబిల్‌క్విజ్ - 26"** అని టైపు చేసి, ప్రశ్న నంబరు, జవాబు, బైబిల్ రెఫెరెన్సుతో జవాబులన్నీ ఒకే మేసేజ్‌లో 9440217726 నంబరుకు పంపాలి. **E - mail** ద్వారా పంపేవారు సబ్జెక్ట్ దగ్గర మీ పేరు, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరు, బైబిల్ క్విజ్-26 అని టైపు చేసి ప్రశ్న నంబరు, జవాబు, బైబిల్ రెఫెరెన్సుతో 20 ప్రశ్నలకు జవాబులన్నీ ఒకే మెయిల్‌లో holiness.ierf@gmail.comకి పంపాలి. పోస్టుకార్డు లేదా ఎన్వలప్ కవరు ద్వారా జవాబులు (తెల్లపేపరు మీద, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరు, మీ ఫోన్ నంబరు వ్రాసి) పంపదలచిన వారు ఈ నెల 20వ తేదిలోపు **పరిశుద్ధత-బైబిల్ క్విజ్, పోస్ట్‌బాక్స్ నెం.28, ఒంగోలు-523001** అడ్రసుకు పంపగలరు.

**అన్ని ప్రశ్నలకు సరైన జవాబులు వ్రాసిన వారిలో ఒకరికి "నాజరు" (సంసోను కథ) అను పుస్తకము (వెల రూ. 65/-) లక్కీడిప్ ద్వారా ఎంపిక చేసి ఉచితంగా పంపబడును**

**సీరియల్ నంబరు**

మరియు మీ

**ఫోన్ (మొబైల్) నంబరు**

తప్పని సరిగా వ్రాయాలి. లేనిచో జవాబులు అంగీకరించబడవు.

## చందాదారుల వివరాలు

| | |
|---|---|
| పాస్టరు కె. సామ్యేల్ రాజేంద్రగారు | రూ. 5,000 |
| పాస్టర్ కె. సంగ్రామ్, అమెరికా | రూ. 5,000 |
| కుమారి జయదేవి, గుంటూరు | రూ. 5,000 |
| పాస్టరు విజయచంద్రగారు, బెంగుళూరు | రూ. 3,000 |
| శ్రీమతి కె. కమలాసామ్రాట్, ఒంగోలు | రూ. 3,000 |
| శ్రీ కె. జోనాతానుగారు, చెన్నై | రూ. 2,000 |
| శ్రీ యం. జోసఫ్, రేపల్లె | రూ. 2,000 |
| పాస్టర్ డానియేల్‌గారు, ఒంగోలు | రూ. 1,500 |
| శ్రీమతి పి. అనిత, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం జిల్లా | రూ. 1,200 |
| శ్రీ కె. హనోక్, న్యూఢిల్లీ | రూ. 1,000 |
| శ్రీమతి రాణిప్రసాదరావు, రేపల్లె | రూ. 1,000 |
| శ్రీమతి కె. సుభద్ర, విజయవాడ | రూ. 1,000 |
| శ్రీమతి రత్నకుమారి, కరీంనగర్ | రూ. 500 |
| శ్రీ పరుసు వెంకటరావు, బెంగుళూరు | రూ. 500 |
| శ్రీ పి. యేసుబాబు లోకేష్, ఎర్రంపల్లి, ప.గో.జిల్లా | రూ. 500 |
| శ్రీ పి. దేవదానం, నగరంపాలెం, గుంటూరు | రూ. 500 |
| కుమారి లీనా, బెంగుళూరు | రూ. 500 |
| శ్రీమతి మార్తామనోరమ, హైదరాబాద్ | రూ. 500 |
| శ్రీమతి అరుణమ్మ, ఒంగోలు | రూ. 500 |
| శ్రీ వి. యోహాను, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. 500 |
| శ్రీమతి కె.లూధియ, గోగులమూడి, గుంటూరుజిల్లా | రూ. 500 |
| శ్రీమతి వి.శారాభాయి, భీమవరం (ఆగష్టు) | రూ. 300 |
| శ్రీమతి వి.శారాభాయి, భీమవరం (అక్టోబర్) | రూ. 300 |
| శ్రీమతి సువర్ణరత్నకుమారి, విజయవాడ | రూ. 300 |
| పాస్టర్ పి. సత్యానందం, మౌలాలి, హైదరాబాద్ | రూ. 300 |
| పాస్టర్ జి. నల్లయ్య, కందుకూరు, ప్రకాశంజిల్లా | రూ. 300 |
| శ్రీ కె. సురేష్, ఉప్పరపల్లె, కడప జిల్లా | రూ. 300 |
| శ్రీ టి. నాగరాజు, చీమకుర్తి, ప్రకాశంజిల్లా | రూ. 300 |
| శ్రీ కె. ఉజ్జీవరాజు, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. 250 |
| శ్రీ ఆర్. ఇన్నయ్య, గుంతకల్లు | రూ. 200 |
| పాస్టర్ కె. జాన్‌మార్క్, క్రొత్తపట్నం | రూ. 200 |
| శ్రీ టి. చిన్నా, మల్కీపురం, తూ.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీమతి బి. ప్రేమలత, కడప | రూ. 200 |
| శ్రీమతి కె. వాణికుమారి, చీరాల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీ డి. సుమన్, రుద్రాంగి, కరీంనగర్‌జిల్లా | రూ. 200 |
| పాస్టర్ పి. కొర్నేలి, మామిళ్ళపల్లి, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి జి. లీలారాణి, ఒంగోలు, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీ బి. నాగభూషణం, వెంకటగిరి, నెల్లూరుజిల్లా | రూ. 200 |
| శ్రీ పి. దేవదానం, పెదదోర్నాల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| కుమారి లక్ష్మిప్రియ, ఒంగోలు | రూ. 200 |
| శ్రీ కొట్టె కమల్, శ్రీరాంపురం, ఆదిలాబాద్ | రూ. 150 |
| పాస్టర్ జె. జయరాములు, కాకినాడ | రూ. 150 |
| పాస్టర్ ప్రకాశం, నారాయణపురం, వరంగల్‌జిల్లా | రూ. 150 |
| శ్రీ కె.జె. జ్యోతిరాజ్, మార్కాపురం | రూ. 150 |

## పాఠకుల పేజి

'పరిశుద్ధత' పత్రికలో **'పాఠకుల పేజీ'** అనే శీర్షిక ప్రారంభించుచున్నాము. ఈ పేజీ పూర్తిగా పాఠకులకు కేటాయించబడినది. ఈ పేజీలో మీ కుటుంబ సభ్యుల యొక్క పుట్టినరోజు, పెళ్ళిరోజు వేడుకలకు సంబంధించి వారికి పత్రికా ముఖంగా శుభాకాంక్షలు తెలియజేయ వచ్చును. మీ కుటుంబంలోని యువతీ యువకుల వివాహ సంబంధ సమాచారం అలాగే సువార్త సభల సమాచారం, పదవీ విరమణ సమాచారం, జ్ఞాపకార్ధ కూడికల సమాచారం కూడా పంపవచ్చు. పత్రిక గురించి మీరు వ్రాసే ఉత్తరాలు కూడా ఈ శీర్షికలో ప్రచురించబడతాయి. అయితే ఈ అవకాశం ఉపయోగించదలుచుకునే వారు చందాదారులై ఉండాలి. పత్రికకు కట్టిన చందా మొత్తాన్నిబట్టి వారికి స్థలం కేటాయించబడుతుంది. సంవత్సర చందాదారులకి పేజీలో 1/4, రూ. 500 కట్టిన వారికి 1/2 పేజీ, రూ. 1000 కట్టిన వారికి ఫుల్ పేజీ కేటాయించబడును. రూ. 2000 కట్టిన వారికి టైటిల్ (కలర్) లోపలి పేజీలో 1/2 పేజి. రూ.5000 కట్టిన వారికి టైటిల్ లోపలి ఫుల్ పేజీ కేటాయించబడును. అయితే ఈ అవకాశం సంవత్సరంలో ఒక్కసారి మాత్రమే ఉచితంగా ఇవ్వబడుతుంది. ప్రతి నెలా 5వ తేదీ తర్వాత తేదీలలోని సంధర్భాలను మాత్రమే పంపించాలి. ఫోటో ప్రచురించాలంటే మీ ఫోటోని **Whatsapp** ద్వారా 9440217726కి లేదా ఈ-మెయిల్ ద్వారా holiness.ierf@gmail.comకి పంపాలి. పోస్ట్‌లో పంపకూడదు.

| | |
|---|---|
| శ్రీ పి. ఆనంద్‌సాగర్, కాకినాడ | రూ. 150 |
| పాస్టర్ వి.ఎ.యన్.ప్రసాద్, జద్ఘర్ల | రూ. 150 |
| పాస్టర్ టి.విజయపాల్, నరసరావుపేట | రూ. 150 |
| శ్రీమతి బి. ఎస్తేర్‌రాణి, గోగులమూడి, గుంటూరు జిల్లా | రూ. 150 |
| పాస్టర్ టి.ఆదాము, శంకవరప్పాడు, ప్రకాశంజిల్లా | రూ. 150 |
| శ్రీమతి బి. కళ్యాణి, బెంగుళూరు | రూ. 150 |
| పాస్టర్ ఎ మత్తయ్య, వినుకొండ, గుంటూరు జిల్లా | రూ. 150 |
| శ్రీ పి. చిన్నారావు, విజయవాడ, కృష్ణాజిల్లా | రూ. 150 |
| శ్రీమతి పి. విజయలక్ష్మి, ఎర్రగొండపాలెం, ప్రకాశం జిల్లా | రూ. 150 |
| పాస్టర్ బి. నెహెమ్యా, చిన్నగంజాం, ప్రకాశంజిల్లా | రూ. 150 |
| శ్రీ టి. సునీల్‌కుమార్, కోవెరపాలెం, నెల్లూరుజిల్లా | రూ. 150 |
| శ్రీమతి వై. కెజియాసత్యసారధి, హైదరాబాద్ | రూ. 150 |
| శ్రీమతి జి. రోజమ్మ, చీరాల, ప్రకాశం జిల్లా | రూ. 100 |
| పాస్టర్ బి. జకర్యా, రావిపాడు, ప్రకాశం జిల్లా | రూ. 100 |

నెట్ బ్యాంకింగ్ ద్వారా డబ్బు ట్రాన్స్‌ఫర్ చేసిన వారు తప్పని సరిగా మాకు ఫోన్ చేసి తెలియజేయాలి. లేనిచో వారి పేరు చందాదారుల లిస్టులో ఉండదు. చందాకట్టిన వారిలో ఎవరి పేరైనా లేనిచో దయచేసి 9440217726 నంబరుకి ఫోన్ చేయమని కోరుచున్నాము